

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 19, జూన్ 2024 — 16 పేజీలు


## తెలంగాణలో విద్యారంగాన్ని బలోపేతం చేస్తాం



రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సీతక్క

మరిపెడ, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు కృషిచేస్తామని రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమశాఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. మంగళవారం

# నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు

2 లో..

- మొట్టమొదటిసారిగా మంత్రిహోదాలో గిరిజన సమస్యలపై సమీక్ష
- ఐటీడీఏ అధికారులు నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరిక
- గిరిజనుల సమస్యలను వేగంగా పరిష్కరించాలని మంత్రి సీతక్క హుకుం

ములుగు క్రైమ్ ప్రభాతవార్త:

గత పదేళ్ళ కారు పార్టీ పాలనలో గిరిజనుల సంక్షేమం పట్ల నాటి ప్రభుత్వ పెద్దలు కాగితాలకే పరిమితమైన హామీలతో గిరిజనులను చిన్నచూపు చూశారు. ఐటీడీఏ నేడు ఈ దుస్థితిలో ఉండటానికి కారణం నాటి పాలకుల ఒంటెద్దు పోకడ నిర్ణయాలే ఆదివాసుల అభివృద్ధికి నిరోధకలుగా మారాయి. కోట్ల రూపాయల నిధులను ఐటీడీఏలో అధికారులు పందికొక్కుల మెక్కుతు, రూపాయి పనికి వంద రూపాయలు బిల్లులు పెట్టుకున్నా నాటి ప్రభుత్వం మౌనంగానే ఉంది. స్రపతి పనికి కమిషన్ల లెక్కలు కట్టే కమర్షియల్ కేటుగాళ్లకు ఐటీడీఏ కార్యాలయం ఆర్థిక రాజధానిలా అడ్డాగా ఉంది. చీపరు కట్టల కొనుగోలు మొదలుకొని కోట్ల రూపాయల కాంట్రాక్టు పనుల బిల్లుల చెల్లింపు వరకు బల్ల కొంద పైసల మూటలు పెట్టందే ఇక్కడ పెద్ద సారు కలం కదపరన్న విషయం బహిరంగమే... అయినా నాటి ప్రభుత్వం లెక్కలపై ఆరాలేదు. ఆడిట్ అధికారులు సహకారంతో నాకింత... నీకెంత... అనే విధంగా ఐటీడీఏ నిదులు అడ్డగోలుగా కొల్లగొట్టారు. పదేళ్లుగా గిరిజన గూడెలల్లో పేరుకుపోయిన అనేక సమస్యలపై






# నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు

మొదటి పేజీ తరువాయి :

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దృష్టి సారించింది. ఈ సందర్భంగా మంగళవారం ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క గిరిజన సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి హోదాలో మొట్టమొదటి సారిగా ఐటీడీఏ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో జరిపిన ఈ సమావేశంలో అధికారులకు ముచ్చెమటలు పట్టించారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న అనేక సమస్యలు సత్వర పరిష్కారంపై చర్చించారు. ఐటీడీఏ కార్యాచరణ ప్రణాళిక సమీక్ష సమావేశంలో మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఐటీడీఏ





ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ యాదవ్, ఏటూరునాగారం ఏఎస్పీ మహేష్ బి.గీతేలతో కలిసి నిర్వహించారు. ఐటీడీఏ కార్యాలయం తలుపు తట్టే ప్రతి ఒక్క గిరిజనుని సమస్యను తొందరగా పరిష్కరించాలన్నారు. ములుగు జిల్లాను అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలబెట్టాలని, విధి నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారికైనా శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరికలు చేశారు. త్వరలోనే ఐటీడీఏ పాలక మండలి సమావేశం ఏర్పాటు చేసి గిరిజన గూడెల్లో నెలకొన్న అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. మంత్రి మాట్లాడుతూ.. గిరిజన సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రభుత్వం ఐటీడీఏ కార్యాలయాలను ఏర్పాటు చేసిందని త్వరలోనే ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పాలకమండలి సమావేశాన్ని ఏర్పాటు చేసి గిరిజనుల సమస్యలను పరిష్కరించడం కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, పనులు అత్యంత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని, ఎక్కడ అవినీతికి తావు లేకుండా పనులు జరగాలన్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో నడిచే పాఠశాలలు, వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని, వసతి గృహాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండాలని, కలుషిత ఆహారం తినడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే సంఘటనలు కనపడద్దన్నారు. ఐటీడీఏ పాఠశాలలో మెరుగైన మార్పులు రావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గిరిజనుల ఆరోగ్యం పట్ల వైద్య శాఖ అప్రమత్తంగా ఉండాలని, గుత్తి కోయ ప్రాంతాలలో ప్రత్యేకంగా హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, వరదల సమయంలో గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆసుపత్రులకు తరలించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఆశ, అంగన్వాడీల సమన్వయంతో పనిచేస్తూ గ్రామాలలో వైద్య సదుపాయాలు కల్పించాలని గిరిజనులకు ఆరోగ్యంపై ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఐటీడీఏ కార్యాచరణ ప్రణాళిక సమీక్ష సమావేశంలో మంత్రి సీతక్క చేసిన హెచ్చరికలతో ఇకనైనా నిర్లక్ష్యపు అధికారుల పనితీరు మారుతుందేమోనని పలు ఆదివాసీ సంఘాలు ఎదురుచూస్తున్నాయి. ఎన్నో ఏళ్లుగా ఐటీడీఏలో పేరుకుపోయిన అనేక సమస్యల దస్త్రాలను మంత్రి సీతక్క దుమ్ము దులుపుతారని ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజనులు ఆశతో చూస్తున్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన అయ్యప్ప స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

చౌటుప్పల్, జూన్ 18 ప్రభాతవార్త

చౌటుప్పల్ పట్టణంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ సత్యదేవ సహిత శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ 9వ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఉదయం సుప్రభాసేవ, గోపూజ, ధ్వజారోహణము, స్వస్తి పుణ్యాహావాచన కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఆలయంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు -సంధ్య దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, బొడిగె అరుణ బాలక్రిష్ణ, బండమీది మల్లేశం, ఉబ్బ వరమ్మ వెంకటయ్య, తాడూరి పరమేష్, రామాలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, ఆలయ ప్రతినిధులు తూర్పాటి శంకర్, చింతల సాయిలు, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, దేవరపల్లి



గోవర్ధన్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, మంచికంటి భాస్కర్‌గుప్తా, సుక్క సుదర్శన్, ఊడుగు రమేష్, అంతటి రాము, బొడ్డు రాజేందర్‌రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, కాసుల వెంకటేశం, దాసోజు మధు, శంకర్, నర్సింహా, గుర్రం వెంకటేశం, దాసోజు లింగాచారి, ఆలయ అర్చకుడు ఓంకారశాస్త్రి పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజి ఘటనలో నిందితులను శిక్షించాలి : జక్కి నగేష్

బీబీనగర్, జూన్ 18 ప్రభాతవార్త

దేశంలో జరిగిన నీట్ పరీక్ష పేపర్ లీకేజి సంఘటనపై విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని బిఆర్ఎస్‌వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నీట్ పరీక్ష లీకేజిపై కేంద్రం స్పందించకుండా ఎవ్వరైతే రేట్స్ మార్కులు పొందారో వారి స్కోర్ కార్డు రద్దు చేసి వారి మళ్లీ పరీక్షలు నిర్వహించడం అంటే నీట్ అవకతవకలను పక్కదారి పటిటంచడమేనన్నారు. నీట్ పరీక్షలపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని, వాటిని నివృత్తి చేయకుండా ఎన్‌టిఎ ఏకపోంగా వ్యవహరిస్తుందన్నారు. పరీక్ష కంటే ముందు రోజు బీహార్‌లోని పాట్నాలో 13 మంది పేపర్ లీకేజి విషయంలో అరెస్టు చేశారన్నారు. హర్యానాలో ఒక పేపర్ సెంటర్ కలిగిన ఎనిమిది మంది విద్యార్థులకు ల్యాప్ ర్యాంకులు వచ్చాయన్నారు. రాజస్థాన్ గుజరాత్‌లో కూడా ఇలాంటి లీకేజి అంశాలు ముందుకు వచ్చాని, వాటిపై విచారణ చేపట్టాలన్నారు. పరీక్ష హాజరైన 24 లక్షల మంది విద్యార్థులు రీ ఎగ్జామ్ నిర్వహించి ఎన్‌టిఎ రద్దు చేయాలన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



## విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

హాలియా, ప్రభాతవార్త, జూన్ 18:

విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అనుముల మండలం చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముడుసు ప్రకాష్ అన్నారు. మంగళవారం పాఠశాలలోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను విద్యార్థులు ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. తుమ్మకొమ్మ రామకృష్ణ, వద్యా సునీత, గార్లపాటి శ్యామలాదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

..75వేల ఆస్థి నష్టం

పెన్‌పహాడ్,18జూన్,ప్రభాతవార్త :



ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌తో ఆవు మృతి చెంది సుమారు 75వేల ఆస్థినష్టం జరిగిన సంఘటన మండల పరిధిలోని చిన్నగారెకుంట తండా గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రైతు ధరావత్ చాంప్లాకు చెందిన ఆవును అడవిపై మేతకు వదిలిపెట్టగా, ఆవు మేత మేసుకుంటూ వెళుతూ రోడ్డుపై ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఉన్న విద్యుత్ తీగలను ప్రమాదవశాత్తు తగలడంతో విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది.రూ.75వేల ఆస్థినష్టం జరిగిందని బాధితుడు తెలిపారు.విద్యుత్ అధికారులు పరిశీలించి తనకు నష్ట పరిహారం అందించాలని కోరారు.

## ఆలేరు రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు జీడికల్ మార్గంలో శారాజీపేట దుర్గమ్మగుడి సమీపంలో సోమ వారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ఇద్దరి పరిస్థితి విషమంగా మారింది. పోలీసుల కథనం ప్రకారం.. యాదాద్రి జిల్లా గుండాల మండలం బ్రాహ్మణపల్లికి చెందిన గవ్వల అయిలయ్య(47), మేడ ఐలయ్య, కవిత హైదరాబాదు నుంచి స్వగ్రామమైన బ్రాహ్మణపల్లికి సోమవారం రాత్రి కారులో బయలుదేరారు. రాత్రి 12 గంటల సమయంలో శారాజపేట సమీపంలోకి చేరిన క్రమంలో గతంలో మరమ్మత్తులకు గురైన రోడ్డు వద్ద కారు అదుపుతప్పి రోడ్డు పక్కన కంపచెట్లలో పడి పోయింది. ఈ ఘటనలో గవ్వల ఐలయ్య అక్కడికక్కడే మృతి చెందగా, మేడ ఐలయ్య, కవితకు తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరికీ పక్కటెముకలు విరిగాయి. క్షతగాత్రులను మొదటగా ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి అనంతరం హైదరాబాదులోని ఒక ప్రైవేటు ఆసుపత్రి తరలించారు. సంఘటన విషయమై మంగళవారం అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆలేరు ఎస్సై జి.వెంకటశ్రీను చెప్పారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంకు చెందిన కుందేళ్ళ సంపత్ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై మృతి చెందాడు. మృతుని తండ్రి కుందేళ్ళ గణేష్ ఫిర్యాదు మేరకు సోమవారం ఎస్సై సుధాకర్ రెడ్డి వివరాలు తెలిపారు. ఈనెల 16వ తేదీన బైక్‌పై పారుపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో పరమేశ్వర్ వ్యవసాయ భావి సమీపంలో సూర్యవంశం రాజేందర్ అనే వ్యక్తి అజాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ ఎదురుగా వచ్చి ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలపాలైన సంపత్ చికిత్స నిమిత్తం భువనగిరి ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సంపత్ రాత్రి 10:30 నిమిషములకు మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళా సాధికారితపై అవగాహన సదస్సు

బీబీనగర్, జూన్ 18 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం కొండమడుగు సెక్టార్ పరిధిలో మంగళవారం జిల్లా మహిళా సాధికారితపై మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. లింగ వివక్షత, సమానత్వం, గృహ హింస, బాల్య వివాహాలు, స్వీయ స్వాతంత్ర్యం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం బృందం జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ హర్ష, జెండర్ స్పెషలిస్టు నిఖిత, మనీషా, అంగన్‌వాడి టీచర్లు శోభారాణి, అమల, రహీమున్నిసా, తల్లులు, మహిళలు తదితరులున్నారు.

# ఆరోగ్యశ్రీ సిబ్బంది వేతనాలు పెంచాలి

గూడూరు, జూన్ 18, (ప్రభాతవార్త)

ఆరోగ్యశ్రీ విభాగంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ క్యాటగిరీల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి వేతనాల పెంపు చేస్తూ ఆరోగ్యమిత్రలకు డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడర్ కల్పించాలని ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాసాల శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈమేరకు జిల్లా పర్యటనకై వచ్చిన రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్కకు వినతిపత్రం అందజేసినట్లు శ్రీనివాస్ తెలిపారు. ఆరోగ్యశ్రీ సిబ్బందికి కనీస వేతనంగా నెలకు రూ. 35వేలు చెల్లించాలని, టిఎ డిఎల చెల్లింపు సౌకర్యం కూడా కల్పించాలని కోరినట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తించి షఫ్టింగ్ విధానాన్ని రద్దు చేయాలని, పదహారేళ్లుగా పిహెచ్‌సిలలో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్యమిత్రలను తిరిగి పిహెచ్‌సిలకే కేటాయించాలని, ఆరోగ్యశ్రీలో ఖాళీ పోస్టులను భర్తీ చేసి సీనియారిటీ ప్రకారం పదోన్నతులు కల్పించాలని కూడా తమ వినతిపత్రంలో విజ్ఞప్తి చేసినట్లు శ్రీనివాస్ తెలిపారు. విధి నిర్వహణలో మృతి చెందిన ఆరోగ్యశ్రీ ఉద్యోగి కుటుంబానికి ప్రభుత్వం నుండి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఉద్యోగులందరికీ హెల్త్‌కార్డు సౌకర్యం కల్పించాలని కోరినట్లు తెలిపారు. ఇప్పుడు ఇస్తున్న వేతనాలు పారిశుద్ధ్య సిబ్బందికి ఇస్తున్న వేతనాల కన్నా తక్కువగా ఉంటున్నాయని, వచ్చే వేతనాల్లో సగం మొత్తం రవాణా ఖర్చులకే పోతున్నాయని అన్నారు. దీంతో కుటుంబ పోషణ భారంగా తయారైందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తమ విజ్ఞప్తుల పట్ల సానుకూలంగా స్పందించాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేసారు.

# గుట్కా,అంబర్లపై పోలీసుల ఉక్కుపాదం ఎస్సై జగదీశ్వర్

### రూ.2లక్షల 50వేల విలువైన గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

### గుట్కాలు విక్రయిస్తే కఠిన చర్యలు

తొర్రూరు,జూన్ 17, (ప్రభాతవార్త)

తొర్రూరు పట్టణంలో విచ్చలవిడిగా విక్రయిస్తున్న గుట్కా,అంబర్లపై పోలీసుల ఉక్కుపాదం మోపుతున్నారు.మంగళవారం తొర్రూరు ఎస్సై జగదీశ్వర్ నేతృత్వంలో మండలంలోని మూడు కిరాణం షాపుల్లో పోలీసులు దాడులు నిర్వహించి రూ.2లక్షల 50వేల విలువైన గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మండలంలోని వివిధ గ్రామాలతోపాటు పట్టణంలోని వ్యాపారులపై షాపుల్లో గుట్కా,అంబర్ ప్యాకెట్లను నిషేధించుటకై ప్రభుత్వ ఆదేశాల మేరకు దాడులు నిర్వహించినట్లు తెలిపారు.ప్రభుత్వ నిషేధిత వస్తువులైన అంబర్,గుట్కాలను ఎవ్వరు విక్రయించొద్దని,అందుకు విరుద్ధంగా నిర్వహిస్తే చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రాంజీ నాయక్,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో బర్రెపడ్డ మృతి

నెల్లికుదురు, జూన్ 18, (ప్రభాతవార్త)



మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామంలో విద్యుత్ షాక్‌తో బర్రెపడ్డ(దున్నపోతు) మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన బాదిశరైతు బందారు మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం ప్రతిరోజు మాదిరిగానే మేతకోసం వెళ్తున్న క్రమంలో గ్రామంలోని ఒ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌కు అమర్చి ఉన్న ఎర్తువైరు విద్యుత్ ప్రసారం కావడంతో దానికి తగిలిన బర్రెపడ్డ అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు.కాగ బర్రెపడ్డ విలువ రూ.30వేల వరకు ఉంటుందన్నారు.విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే బర్రెపడ్డ మృతి చెందిందన్నారు.విషయం తెలుసుకున్న విద్యుత్ అధికారులు ఎర్తువైరును పరిశీలింగా ఎర్తువైరుకు ప్రవహిస్తున్న విద్యుత్‌తో బుగ్గకూడ వెలిగిందన్నారు. నిత్యం ప్రజలు తిరుగుతూ ఉండే ప్రదేశంలో ట్రాన్స్ ఫార్మర్‌కు విద్యుత్ ప్రవహిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై గ్రామ ప్రజలతోపాటు బాదితుడు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.విద్యుత్ అధికారులు స్పందించి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

వరంగల్ (ప్రభాతవార్త):



వరంగల్ ఇంతేజార్గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వరంగల్ బస్టాండ్ ఆవరణలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మచ్చ శివకుమార్ తెలిపారు. మంగళవారం వారు వివరాలు వెల్లడిస్తూ మరణించిన వ్యక్తి భవన నిర్మాణ కూలి అని, ఇతను ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా ఇతని పేరు ఓగి అని అంటున్నారని, ఇతని వయసు సుమారు 45 నుంచి 50 సంవత్సరాలు ఉంటాయని అన్నారు. ఇతను వారం రోజుల క్రితం ఎల్బీనగర్‌లో ఒక బిల్డింగ్ దగ్గర కూలిగా పనిచేసి వచ్చిన డబ్బులతో ప్రతిరోజు తాగుతూ సరిగా పనిచేయకపోవడముతో వెళ్లి పొమ్మన్నారని తెలిసిందని, ఎవరికైనా ఇతని గురించి తెలిస్తే వెంటనే ఇంతే జార్గంజ్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని, లేదా 8712685118 నంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు.

# అనుమతి లేని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్

హనుమకొండ ఎడ్యుకేషన్,(ప్రభాతవార్త):




ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా కొనసాగుతున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. మంగళవారం డివైఎఫ్ఐ జిల్లా శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డీఈవో అబ్దుల్ హైకి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. హనుమకొండ నగరంలో హంగు ఆర్భాటాలతో కొన్ని కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు తల్లిదండ్రులను మోసం చేస్తూ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని, అలాంటి వాటిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే గల్లి గల్లీన స్కూలు ఏర్పాటు అవుతున్న వాటిని అరికట్టడంలో విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ప్రభుత్వం నుంచి అనుమతి పొందకుండానే కిడ్స్ పేర్లతో ప్లే స్కూల్‌లను ఏర్పాటు చేస్తూ లక్షలాది రూపాయలు ఫీజులను వసూలు చేస్తు మధ్యతరగతి కుటుంబాలను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లాలోని విద్యాశాఖ అధికారులు స్పందించి అనుమతి లేని స్కూల్‌లపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ నాయకులు వినతిపత్రం కోరారు.




# ట్రాక్టర్ కింద పడి చిన్నారి మృతి

గూడూరు, జూన్ 18, (ప్రభాతవార్త)

ఇంటి వద్ద ఆడుకుంటూ వెళ్లిన ఓ చిన్నారి ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడి మృతి చెందిన విషాద సంఘటన మండలంలోని మట్టెవాడ గ్రామంలో మంగళవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం సంఘటన వివరాలిలా ఉన్నాయి. మట్టెవాడ గ్రామానికి చెందిన మేడ జయంత్ కూతురు మేడ మోహనశ్రీ (3) ఇంటి వద్ద ఆడుకుంటూ అక్కడే ఆగిఉన్న ట్రాక్టర్ సమీపంలోకి వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ముందుకు కదలడంతో దాని కింద పడి తీవ్రంగా గాయపడిందని, వెంటనే బాలికను వైద్యచికిత్సకై తొలుత మహబూబాబాద్‌కు తరలించి పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో అక్కడి నుండి వరంగల్ ఎంజిఎంకు తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు. అక్కడ చిన్నారి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. కాగా ఈ సంఘటనపై పోలీసులకు ఇంకా ఫిర్యాదు అందలేదని తెలిసింది.

# జాబ్‌మేళాను ఉపయోగించుకోవాలి

గంగారం, జూన్ 18, (ప్రభాతవార్త)

రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క ఆధ్వర్యంలో ఈనెల 19న ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామంలో నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాను గంగారం మండలంలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు కోరారు. ఈ జాబ్‌మేళాలో తమ సంస్థల ద్వారా ఉద్యోగావకాశాలు కల్పించేందుకు 58 కంపెనీలు ముందుకొస్తున్నాయని అన్నారు. 7వ తరగతి నుండి డిగ్రీ వరకు చదివిన, వృత్తి విద్య కోర్సులు చేసిన వారికి వారివారి విద్యార్హతలను బట్టి ఉద్యోగావకాశాలు కల్పించనున్నారని, మండలానికి చెందిన నిరుద్యోగ యువతీయువకులు కూడా ఈ మెగా జాబ్‌మేళాకు తరలివెళ్లాలని వీరు కోరారు.

# నిద్రిస్తున్న పసికందుపై కుక్కల దాడిచికిత్స పొందుతూ మృతి

తొర్రూరు,జూన్ 17, (ప్రభాతవార్త)



మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన నిద్రిస్తున్న పసికందుపై కుక్కలు దాడి చేయగా, చికిత్స పొందుతూ మృతి చెందిన విషాద సంఘటన చోటుచేసుకుంది. బాదితుడు పసికందు తండ్రి దర్శనం వెంకన్న తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.... వెంకన్న,రేణుక దంపతులకు మగశిశువు పుట్టి 42రోజులౌతుంది. బిడ్డకు తల్లిపాలు పట్టి. ఇంటిబైయట మంచంపై పడుకోబెట్టి మోహం కడుకుంటున్న క్రమంలో అకస్మాత్తుగా వచ్చిన కుక్కలు ఒక్కసారిగా నిద్రిస్తున్న పసికందుపై దాడిచేయడంతో అస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు.

# వ్యవసాయ బావిలో పడి వృద్ధురాలు మృతి

ఇనుగుర్తి,జూన్ 17,(ప్రభాతవార్త)



ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మతిస్థిమితం లుని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండలంలోని కోమటిపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై వంశీధర్ తెలిపిన వివరాల ప్రకారం కోమటిపల్లి గ్రామానికి చెందిన మంగమ్మ (80) గత మూడు రోజుల క్రితం ఇంటినుండి వెళ్లిన వృద్ధురాలు గ్రామ శివారులోని వ్యవసాయ బావిలోపడి శవమై మృతి చెందిందని,కుటుబ సభ్యుల పిర్యాది మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రాణం ఉన్నంత వరకు ప్రజాసేవకు పునరంకితమవుతాను

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-రూ.1.30కోట్ల నిధులతో నిర్మించిన కళాశాల భవనం ప్రారంభోత్సవం**

**-బాలికలు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి..**



*చిట్యాల, జూన్ 18, (ప్రభాతవార్త)*

ఎమ్మెల్యేగా తనకు ప్రజలు ఇచ్చిన హామీ మేరకు ప్రాణం ఉన్నంతవరకు ప్రజాసేవకు పునరంకితమవుతానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. మండలకేంద్రంలోని కస్తూరిబా గాంధీ ఆశ్రమ పాఠశాలలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ సుమలత అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. తొలుత గ్రామపంచాయతీ కార్యాలయం నుండి విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, మండల నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు, అనంతరం ర్యాలీగా ఎమ్మెల్యే కళాశాల భవనానికి చేరుకొని నూతన భవన నిర్మాణానికి లంచ్ నెంబర్ శంకుస్థాపన చేశారు. తరగతి గదులను ప్రారంభించారు. పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని కోత్తూరి అంజన 10/10జీపీఏ మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలవడంతో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సమావేశంలో తాసీల్దార్ ఎండి ఖాజా మోహియోద్దీన్, జిల్లా పరీక్షల నియంత్రణ అధికారి రవీందర్ రెడ్డి, ఎంఈఓ కోడెపాక రఘుపతి, ఎంపిటీసీలు కట్కూరి పద్మ-నరేందర్, దెబ్బేట అనిల్, కో ఆప్షన్ సభ్యుడు ఎండి రాజ్ మహమ్మద్, అమ్మఆదర్శ పాఠశాల ఛైర్మన్ కోకక్కుల ఉమ సదానందం, డిసిసి ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీ కృష్ణ, మండల అధ్యక్షుడు తిరుపతి, మాజీ సర్పంచ్‌లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## డయల్ 100ను మిస్ యూజ్ చేయొద్దు..!

**-భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్**

*భూపాలపల్లి రూరల్, జూన్ 18, (ప్రభాతవార్త)*



డయల్ 100ను మిస్ యూజ్ చేయవద్దని భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ కోరారు. మంగళవారం ఆనయ విలేకరులతో మాట్లాడారు. ఏదైనా ఇబ్బందులు తలెత్తుతే డయల్ 100కి ఫోన్ చేసి సమాచారం అందించాలని 5నిమిషాల వ్యవధిలో సమస్యను పరిష్కరిస్తామని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటూ డబ్బులు పోగొట్టుకుంటే 1930కు ఫోన్‌చేసి వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. పోలీస్ శాఖ ఆపద నిమిత్తం టోల్ ఫ్రీ నెంబర్‌లను తీసుకొచ్చిందని, అవసరానికి మాత్రమే వీటిని వినియోగించాలని కోరారు. పోలీసులు ప్రజల సమస్యలు తీర్చడానికి 24గంటలు అందుబాటులో ఉంటారిన ఆయన స్పష్టం చేశారు.

## హాస్టల్స్‌లో దోమలమందు స్ప్రే

*మణుగూరు, (ప్రభాతవార్త), జూన్ 18 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని ఏజీహెచ్ఎస్(గర్ల్స్), ఎంజేపీటీబీసీ(గర్ల్స్) హాస్టల్స్ నందు దోమల మందు స్ప్రే కార్యక్రమాన్ని నిర్వహించారు. సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ జ్వరాలను అరికట్టేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా హాస్టల్స్ నందు దోమలమందు పిచికారి చేసినట్లు వైద్యసిబ్బంది తెలిపారు. వైద్యసిబ్బంది రాంప్రసాద్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన

*మణుగూరు, (ప్రభాతవార్త), జూన్ 18 :*

విద్యార్థులు చిన్నతనం నుంచే పర్యావరణంపై అవగాహన పెంచుకోవాలని కూనవరం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మీరాహుస్సేన్ అన్నారు. ఆయన మంగళవారం స్కూల్ ఆవరణంలో విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పించారు. ప్రతివిద్యార్థి ఖాళీ ప్రదేశాలల్లో మొక్కలు నాటి పెంచాలన్నారు. తద్వారా అడవులు పెరిగి వర్షాలతో పాటు ఆరోగ్యాన్ని ఇస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సింగా రవిబాబు, సారయ్య, జయలక్ష్మీ, వీరు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయంను పరామర్శించిన రెడ్డి సమాఖ్య నాయకులు

*మణుగూరు, (ప్రభాతవార్త), జూన్ 18 :*

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరు రెడ్డి సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పరామర్శించారు. మంగళవారం ఎమ్మెల్యే పాయం స్వగృహంలో పాయం రాములమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే పాయం, వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సామా శ్రీనివాసరెడ్డి, సానికొమ్ము వెంకటరెడ్డి, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, రెడ్డం శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, (ప్రభాతవార్త) :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం మంగళవారం వైభవంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## అంతర్గత అభ్యర్థులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించాలి

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు టీబీజీకేఎస్ నాయకుల వినతి**

*మణుగూరు, (ప్రభాతవార్త), జూన్ 18 :*

సింగరేణి సంస్థలో అంతర్గత కార్మికుల ద్వారా సంస్థలో ఖాళీగా ఉన్న వివిధ కేటగిరీలలో పోస్టులను భర్తీ చేసేందుకు నిర్వహించే రాతపరీక్షలకు ప్రత్యేకంగా శిక్షణ యాజమాన్యం ఇప్పించాలని కోరుతూ మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ ఇన్‌చార్జి నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం ఎస్వోటూ జీఎం శ్యామ్‌సుందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈపీ ఆపరేటర్(ట్రైనీ), ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఫోర్‌మెన్, అకౌంట్స్, క్లర్క్స్, ఫారెస్ట్ జూనియర్ అసిస్టెంట్, ఎంజీటీ, జేఎంఈటీ తదితర పోస్టులకు సింగరేణి ఆధ్వర్యంలో ఎంవీటీసీ ద్వారా నిపుణులతో శిక్షణ ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పవన్‌కుమార్, నాగేశ్వరరావు, మహేష్, వినయ్, శ్రీనివాస్, రేవన్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

*చిట్యాల, జూన్ 18, (ప్రభాతవార్త)*



మండలంలోని నవాబుపేట గ్రామంలో గౌడ కులస్తులు నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సందర్శించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం తీసుకున్నారు. సందర్భంగా గౌడ కులస్తులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొసిరెడ్డి సాయిసుధా-రత్నాకర్ రెడ్డి, ఎంపిటీసీ సర్వ ఉమా, గౌడ సంఘం అధ్యక్ష, కార్యదర్శులతో పాటు కులస్తులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జిచే విచారణ జరిపించాలి

*అశ్వాపురం,జూన్18,(ప్రభాతవార్త).*

దేశవ్యాప్తంగా నీట్ పరీక్షలో జరిగిన అవకతవక లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలని తెలంగాణ జన సమితి భద్రాద్రికొత్తగూడెం ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నీట్ ఫలితాలను జూన్ 14న విడుదల చేయల్సివుండగా కేంద్రప్రభుత్వం ప్రకటించిన తేదీకన్నా ముందు జూన్04న పార్లమెంటు ఎన్నికల ఫలితాల రోజు విడుదల చేయడం ఒకే రాష్ట్రానికి చెందిన విద్యార్థులకు ప్రథమస్థానం దక్కడంతో పరీక్షపత్రం లీకైనట్లు విద్యార్థుల తల్లిదండ్రుల అనుమానాలకు తావిస్తోందని పరీక్షపత్రాలను లీకుచేసిన వ్యక్తులను కేంద్రప్రభుత్వం కఠినంగా శిక్షించాలని పరీక్షలు మరలా నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## నూతన కలెక్టర్‌ను కలిసిన రేషన్ డీలర్లు

*అశ్వాపురం,జూన్18,(ప్రభాతవార్త).*

ఇటీవల భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన జితేష్ వి పటేల్‌ను మంగళవారం జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు కొడాలి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో డీలర్లు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం సమీప ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు 200నోటు పుస్తకాలు 100పెన్నులు పంపిణీ చేయాలని కలెక్టర్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రేషన్ డీలర్లు మహేష్ రాజయ్య జగన్ కృష్ణ చంద్రం కె శ్రీనివాసరావు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజిపై జ్యుడీషియల్ విచారణ జరపాలి

**-నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలి**

**-వైద్య విద్య ప్రవేశ పరీక్షను రాష్ట్రాలకు అప్పగించాలి**

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*



నీట్ పేపర్ లీకేజి ఘనటపై జ్యూడిషియల్ విచారణ జరపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మే 5వ తేదిన దేశవ్యాప్తంగా జరిగిన నీట్ పరీక్షను దాదాపు 24 లక్షల మంది విద్యార్థులు రాశారని, జూన్ 4న విడుదలైన నీట్ ఫలితాలలో ఎన్నడూ లేని విధంగా 67 మందికి 720/720 మార్కులు వచ్చాయని, టాప్ స్కోర్ వచ్చిన 67మంది విద్యార్థులు ఆరుగురు హర్యానాలోని ఒకే పరీక్ష కేంద్రంలో పరీక్ష రాయడంతో పలు అనుమానాలు తలెత్తాయని పేర్కొన్నారు. పరీక్షకు ఒక రోజు ముందే మే 4న పక్కా ప్లాన్ ప్రకారం పేపర్ లీక్ చేయడం, ఇందుకోసం బీహార్‌కు చెందిన ముఠా 35మంది విద్యార్థుల నుండి రూ.30లక్షల చొప్పున భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసినట్లు తెలిందని తెలిపారు. పేపర్ లీకేజీ వ్యవహారం విద్యార్థుల పాలిట శాపంగా మారిందని, విద్యార్థుల జీవితాలతో అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చెలగాటం ఆడాయుని ఆరోపిం చారు. కేంద్రం అసమర్థత, అధికారుల అలసత్వం కారణంగా లక్షలాది మంది నీట్ పరీక్షను రాసిన విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని, దీనిపై ప్రధాన మంత్రి మోడి నోరు మెదపడం లేదని, ఇప్పటికైనా ఈ కెజిజీ ఘటనపై జ్యూడిషియల్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అలాగే వైద్య విద్య ప్రవేశ పరీక్షను రాష్ట్రాలకు అప్పగించాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.




## ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో షటిల్ పోటీలు ప్రారంభం

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*



గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా జేఎస్ఎస్ ఇండోర్ స్టేడియంలో షటిల్ పోటీలు ప్రారంభమయ్యాయి. ప్రారంభ కార్యక్రమానికి టీయూడబ్ల్యూజే-ఐజేయూ హన్మకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, టీయూడబ్ల్యూజే(హెచ్)143 హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మస్కపురి సుధాకర్, నాయకపు సుభాష్‌లు అతిథులుగా పాల్గొన్నారు. అతిథులకు, క్రీడాకారులను గ్రేటర్ వరంగ్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, పరిచయం చేశారు. వారికి క్లబ్ తరుపున జ్ఞాపకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ బాధ్యులు, క్రీడాకారులు, స్టాఫ్‌రిపోర్టర్లు, జర్నలిస్టులు, షటిల్ కోచ్ రమేష్ పాల్గొన్నారు.

## విద్యాదోపిడీని అరికట్టాలి

**-ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్**

*పరకాల, జూన్ 18,ప్రభాతవార్త*



విద్యా పేరుతో వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజుల వసూళ్లను నిలిపివేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్ డిమాండ్ ఒక ప్రకటనలో చేశారు. ఫీజుల నియంత్రణ కోసం ప్రభుత్వం జీవోలు విడుదల చేసిన అవి అమలుకు మాత్రం నోచుకోవడం లేదన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు తమకు ఇష్టానుసారంగా ప్రతి ఏటా 30 నుంచి 40 శాతం ఫీజులు పెంచుకుంటూ పోతున్నారని, దీంతో తలిదండ్రులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ విద్యాసంస్థలకు ఏజెంటుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. డీజీ, టెక్నో, కాన్సెప్ట్ , ఐఐటి పేర్లతో అధిక ఫీజులు దండుకుంటున్నారని పేర్కొన్నారు. అక్షరాలు నేర్పేందుకు లక్షల రూపాయలు వసూలు చేస్తున్న పాఠశాలలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికే ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలో ఎలాంటి విక్రయాలు చేయకూడదని చెప్పినప్పటికీ యదేచ్ఛగా ప్రైవేట్ యజమాన్యాలు పాఠశాలల్లోనే మెటీరియల్స్ అమ్ముకునే ఆధునిక దుకాణాలుగా మార్చుకున్నారన్నారు. ఫీజుల నియంత్రణ కోసం జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన ఫీజు రెగ్యులరేషన్ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఫీజులు పెంచుకోవాలంటే తల్లిదండ్రులు సమక్షంలో నిర్ణయించాలని కానీ అదే మీ పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ పట్ల దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

## నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

**-నాటు సారా నిర్వాహఖ మహిళలు పరార్**

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ శివారులో నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు దాడి చేశారు. ఎక్సైజ్ చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ అంజన్ రావు సూపరిండెంట్ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు ముల్కనూర్ శివారులోని వడ్డెర కాలనీ చెందిన కొందరు మహిళలు అక్రమ నాటు సారా కాస్తున్నారని సమాచారంతో దాడులు చేయగా నిర్వాహక మహిళుల పరారు కాగా 15 లీటర్ల నాటు సారా 100 లీటల్ల బెల్లం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నాటు సారా కాస్తున్న ఐదుగురు మహిళలు ముల్కనూర్ వడ్డెర కాలనీకి చెందిన రేణుక, బొమ్మ శెట్టి స్వరూప, సరోజన, గొల్లెన లక్ష్మీ, గౌరమ్మగా గుర్తించామని, త్వరలోనే వీరిని పట్టుకొని చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ ఖలీల్, కోటి, వీరమల్లు, లాలయ్య, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.



## బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్‌కు వినతి

*సంగెం, జూన్ 18, ప్రభాతవార్త*



వరంగల్ నుండి గవిచెర్ల, రామచంద్రాపుం, లోహిత గ్రామాల మీదుగా షాపూర్‌కు బస్సు సర్వీసును వేయాలని మంగళవారం హన్మకొండ డిపో మేనేజర్‌కు కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మార్గంలో బస్సు సౌకర్యం లేకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆదేశానుసారం గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని వారు డిపో మేనేజర్‌ను వినతిపత్రం ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, సంగెం మండల సమన్వయ కమిటీ సభ్యులు సోమిడి అంజన్‌రావు ఆధ్వర్యంలో ఆయా గ్రామాల షాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోనికెల శ్రీనివాస్, లోహిత గ్రామ పార్టీ అధ్యక్షులు సత్తన్న, రామచంద్రాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు ఈక బుచ్చయ్య, ఎంపిటిసి చిదిరాల రజిత రాజు, మాజీ ఎంపిటిసి బాబు, రాజేశ్వర్‌రావు, సట్ల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ట్రైబల్ కల్చరల్ యూత్ ఫెస్టివల్‌లో కేయూ విద్యార్థుల ప్రతిభ

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



నేషనల్ ట్రైబల్ కల్చరల్ యూత్ ఫెస్టివల్ 2024 ఏక్తాట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేది నుండి 10వ తేది వరకు ఖర్ధా, ఒడిషాలో విభిన్న సాంస్కృతిక కార్యక్రమాలు అంతర్జాతీయంగా అంగరంగ వైభవంగా జరిగాయని నేడు నగరానికి వచ్చిన కేయూ విద్యార్థులు ప్రభాతవార్తకు తెలియజేశారు. దీనిలో భాగంగా మన తెలంగాణ తరుపున సాంస్కృతి, సాంప్రదాయాలను కళ్ళకు కట్టినట్టుగా అంతర్జాతీయ స్థాయిలో ప్రదర్శించడం జరిగిందని అందరి మెప్పు పొందడం జరిగిందని అన్నారు. వారి ప్రతిభ గుర్తుగా ఏక్తా ట్రస్ట్ వారు మెమెంటోను, ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగిందని అన్నారు. దీనిలో భాగంగా మన తెలంగాణ తరుపున పాల్గొన్న వారు వరంగల్ వాసులైన మన తెలంగాణ కాకతీయ యూనివర్సిటీ వరంగల్ నుంచి పరుషురాం, చందు, మక్సుద్, పవన్, వివేక్, నిఖిల్, నిహారిక, నమిత, సమీక్ష తదితరులు పాల్గొన్నారు.

## విద్యాహక్కు చట్టం అమలుకై వంగపల్లి అలుపెరుగని పోరాటం

**-ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇల్లందుల రాజేష్‌ఖన్నా**

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

విద్యాహక్కు చట్టము అమలు కోసం ఎంఆర్‌పిఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ అలుపెరుగని కృషి చేశారని ఎంఆపిఎస్ జిల్లా అధ్యక్షులు ఇల్లందుల రాజేష్‌ఖన్నా అన్నారు. హన్మకొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రెస్‌క్లబ్ కాన్ఫరెన్స్‌లో పకడ్బందీగా విద్యాహక్కు చట్టం అమలు చేయాలని సీఎం నుండి నిరుపేద పిల్లాడు ఒకే బడిలో విద్యానభ్యాసించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎంఆర్‌పిఎస్-టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ జన్మదిన వేడుకలు స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఎంఆర్‌పిఎస్ టీఎస్ హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ మలిదశ ఉద్యమాన్ని ఉగ్రూతలుగించి వర్గీకరణ పోరాటాన్ని ముందుకు తీసుకుపోయిన యువ నాయకుడు వంగపల్లి అని కొనియాడారు. ఇందిరా పార్కులో 42 రోజుల పాటు విద్యాహక్కు అమలుకై రిలే నిరాహార దీక్షలు చేపట్టారని గుర్తు చేశారు. అంతేకాకుండా మాదిగ యువత చదువు పరంగా ముందుకు పోవాలని ఆశయంతో విద్యపరంగా అనేక మంది పేద విద్యార్థులకు చదువుని అందించాడు. సైకిల్ యాత్ర చేసి డిల్లీలో వర్గీకరణ కోసం దీక్షలు చేసి జాతి ప్రయోజనాల దృష్ట్యా నిరంతరం ఎన్నో పోరాటాలు చేస్తున్న వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఇలాంటి పుట్టి రోజులు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి ఈదునూరి యాకయ్య, వరంగల్ జిల్లా అధ్యక్షులు మైస శోభన్, జిల్లా ఉపాధ్యక్షులు జన్ను సంజీవ్, అనిల్‌కుమార్, ప్రభాకర్, తిరుపతి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## ములుగు సిఐని సన్మానించిన వంగ రవియాదవ్




**ములుగు, జూన్ 18, ప్రభాతవార్త :** నూతనంగా ములుగు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా విధుల్లో చేరిన సిఐ శంకర్‌ను కాంగ్రెస్ పార్టీ జిల్లా బిసి సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంర్భాన్ని పురస్కరించుకొని ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వంగ రవి యాదవ్ మాట్లాడుతూ ములుగు లో పోలీసులు చేపడుతున్న శాంతి భద్రతలకు భంగం కలుగకుండా సహకరిస్తామని తెలిపారు. పోలీసులంటే ప్రజలను కాపాడి వారికి రక్షణ ఉండే రక్షణ కవచాలని అన్నారు. నిత్యం కాపాల కాస్తూ సమాజంలోని అవినీతిని తొలగించి, ప్రాణాలకు తెగించే ప్రజా రక్షకులని ఆయన తెలిపారు. 24 గంటలు విధి నిర్వహణలో ఉంటూ సమాజంలో శాంతి భద్రతలు కాపాడే పోలీసన్నలకు సలాం అని రవి

### పోలీసులు ప్రాణాలకు తెగించి ప్రజలను రక్షించే ప్రజా రక్షకులు
### పోలీసులకు తమవంతు సహకారం అందిస్తాం
### బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్

యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, జిల్లా అధికార ప్రతినిధి ఎండీ. అహ్మద్ పాషా, జిల్లా కార్యదర్శి యాసం రవి కుమార్, జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి కుతుబొద్దీన్, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి జక్కాని రఘువీర్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు సయ్యద్ షకీల్, జిల్లా బీసీ సెల్ కోశాధికారి ఒడ రాజు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బోడ రఘు, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కొత్తకొండ రమేష్, మైనార్టీ సెల్ నాయకులు హాజీ పాషా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నూతన కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవోస్

### పుష్పగుచ్ఛం, శాలువాతో సన్మానం
### ప్రభుత్వ పథకాల అమలులో కృషి చేస్తాం
### టీఎన్జీఓస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు
### టీఎన్జీఓస్ ములుగు జిల్లా కార్యదర్శి మేడి చైతన్య

**ములుగు, జూన్ 18, ప్రభాతవార్త :** ములుగు జిల్లాకు నూతన కలెక్టర్ టీ.ఎస్ దివాకర వచ్చి బాధ్యతలు తీసుకున్న సందర్భంగా టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందజేయడంలో తమ వంతు కృషి చేస్తామని ఆయన తెలియజేశారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన పథకాలను జిల్లా కలెక్టర్ ఆదేశాలను తూ.చా తప్పకుండా పాటించి అర్హులకు అందేలా చూస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కలు ప్రజల అభివృద్ధికి పాటుపడుతూ కొత్త కొత్త పథకాలు ప్రవేశపెడుతున్నారని తెలిపారు. ములుగు జిల్లా ఎక్కువగా ఏజెన్సీ



ప్రాంతమని, ఈ జిల్లాలో ఆదివాసీ గిరిజనులు, లంబడాలు, దళితులు, బీసీలు, మైనార్టీలు ఉంటారని అన్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన కలెక్టర్‌లు క్రిష్ణ ఆదిత్య, ఇలా త్రిపాఠిలు జిల్లా పరిపాలన విభాగంలో టీఎన్జీఓస్‌కు అప్పగించిన పనులు నిబద్ధతతో చేసినట్లు పోలు రాజు వివరించారు. అలాగే నూతన కలెక్టర్‌గా వచ్చిన టి.ఎస్ దివాకర ఆదేశించిన ప్రతి పనిని శక్తివంచన లేకుండా చేస్తామని ఈ సందర్భంగా టీఎన్జీవోస్ కలెక్టర్‌కు హామీ ఇచ్చారు. కాగా ములుగు జిల్లా నెలకొని ఉన్న సమస్యలను రాజు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, కోశాధికారి భూక్య లాల్ నాయక్, వైస్ ప్రసిడెంట్ ఏ. కుమారస్వామి, సహాయ కార్యదర్శి గడ్డం రమాదేవి, అంగన్‌వాడీ జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత, రాంగోపాల్, అనిల్ కుమార్, యశ్వంత్ కుమార్, శ్రీనివాస్, స్వామి, వర్ష, భవిత తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిపై హత్యాచారం చేసిన వారిని ఉరి తీయాలి

### చిన్నారుల ఉసురు తీస్తున్న మృగాలు
### బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్



**ములుగు, జూన్ 18, ప్రభాతవార్త :** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాటేపల్లి లో ఆరేళ్ల బాలికను ఇటీవల కిడ్నాప్ చేసి తీసుకెళ్లి అత్యాచారం చేసిన మృగాన్ని వెంటనే ఉరి తీయాలని బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న నాయక్ మంగళవారం ప్రభుత్వాని డిమాండ్ చేశారు. అత్యాచారం చేసిన మృగాన్ని ఉరి తీయకుండా పోలీసులు ఆ నిందితుడిని కరీంనగర్ కారాగారంలో పెట్టి సకల సౌకర్యాలు అందిస్తుందని ఆయన తెలిపారు. పొట్టకూటి కోసం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నుండి వచ్చి చాలీ చాలని కూలీ పనులు చేస్తూ జీవనాన్ని గడుపుతూ భవిష్యత్తులో తమ కూతురు చదువుకొని తమకు అండగా ఉంటుందని తల్లిదండ్రులు కన్న కలలను కల్లలు చేశారని ఆయన ఆవేదన చెందారు. కిడ్నాప్ చేసి అత్యాచారం చేసి హత్యచేసి పొదల్లో పడేసిన బీహార్ దుండగుడిని పోలీస్ వ్యవస్థ ఎన్‌కౌంటర్ చేయాలని లేదా ఉరి తీయాలని ఆయన తెలిపారు. నేటి సమాజంలో తల్లిదండ్రులు తమ ఆడ బిడ్డలకు జన్మనిస్తే ఆ బిడ్డలు ఏమైపోతారోనని బిక్కు బిక్కు మంటూ రోజులు వెళ్లదీస్తున్నారని జంపన్న నాయక్ పేర్కొన్నారు. ఇలాంటి దుశ్చర్యలు జరుగుతున్నప్పటికీ ఎన్నో మార్పులు జరుగుతున్నా చట్టాలలో మాత్రం మార్పు ఎందుకు రావడం లేదో మేధావులు ఆలోచించాలని ఆయన అన్నారు. వేరే రాష్ట్రం నుంచి పనులు నిమిత్తం మన రాష్ట్రానికి వస్తూ దుర్బుద్ధితో చిన్నారిలను అత్యాచారం చేస్తూ ప్రాణాలు తీస్తున్న క్రూర మృగాలను వెంటనే ఉరితీసి చిన్నారి ఆత్మకు శాంతి చేకూరేలా చేయాలని ఆయన కోరారు. మన దేశంలో ఏనాడైతే స్త్రీ జాతిని గౌరవిస్తూ మనల్ని కన్నా అమ్మ వలె చూస్తారో ఆ నాడే మన రాష్ట్రం, మన దేశం బాగుపడుతుందని బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్ తెలిపారు.

## వెంకటాపూర్ ఎస్సైకి కాంగ్రెస్ నాయకుల సన్మానం

**వెంకటాపూర్, జూన్ 18, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్‌గా నూతనంగా విధుల్లో చేరిన జక్కుల సతీష్‌ను కాంగ్రెస్ పార్టీ అనుబంధ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశాలు ఈ సందర్భంగా ఆయనకు పుష్టగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పోలీసులకు మా సహకారం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, జిల్లా కార్యదర్శి యాసం రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## పోలీసులు కేసు పెడుతారని గోత్తికోయ వ్యక్తి ఆత్మహత్య

ప్రభాతవార్త కన్నాయిగూడెం



మంగళవారం సర్వాయి గ్రామపంచాయితి మల్కపల్లి గ్రామనికి చేందిన పద్దేం లక్ష్యుమయ్య 32 అనే వ్యక్తి పురుగుల మందుతాగి మరణించారు.స్థానిక యస్ఐ సురేశ్ వివరాల ప్రకారం మల్కపల్లి గ్రామనికి చెందిన పద్దేం లక్ష్మయ్య తో పాటు మరో ముగ్గరు వ్యక్తులు బుట్టాయిగూడెం గ్రామనికి చేందిన రైతులకు వద్ద డబ్బులు తీసుకోని 4 ఎకరాల అడవిభూమిని నరికారని ఈ విషయం తెలుసుకున్నా పారెస్టు ఆధికారులు స్థానిక పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారని అన్నారు.పద్దేం లక్ష్మయ్య తనపై కేసుపెట్టి జైలుకు పంపుతారనే భయంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. లక్ష్మయ్యకు భార్య ముగ్గురు అడ బిడ్డలు,ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు.ఇతని మరణంతో కుటుంబం అనాధగా మారింది.

## అంగన్‌వాడి కేంద్రల్లో కోడి గుడ్ల చోరి



ప్రభాతవార్త కన్నాయిగూడెం

అంగన్‌వాడి 2,5 కేంద్రంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడ్డరు,రెండు అంగన్ వాడి కేంద్రాలలో 750 గుడ్లను దొంగిలించి, అంగన్‌వాడి కేంద్రంలొ,పక్కనే గల ప్రాథమిక పాఠశాలలోని తరగతి గదుల్లోని బేంచిల పై,వారండల పై గుడ్లను పగలకొట్టినారు.పాఠశాలలో విధ్యార్థులు బేంచిలపై కుర్చునే పరిస్థితి లేకపోవడం వలన మంగళవారం విధ్యార్థులు పాఠశాలకు వెళ్ళలేదు,అంగన్‌వాడి కేంద్రల టిచర్ల నిర్లాక్ష్యం వల్లనే అగంతకులు ఈ చోరికి పాల్పడ్డరని గ్రామస్థులు అంగన్‌వాడి టిచర్‌ల పై అగ్రహం వ్యక్తం చేసినారు.ప్రతి నెల వచ్చిన గుడ్లను పిల్లలకు,గర్బిణిలకు,బాలింతలకు ఇవ్వకుండా అంగన్‌వాడి కేంద్రల్లో ఎందుకు నిల్వ పెట్టుకున్నారని ఎంపిపి జనగం సమ్మక్క అంగన్‌వాడి టిచర్‌లను ప్రశ్నించారు. ఇప్పటికైన క్రమం తప్పకుండా విధులకు హజరవ్వాలని లేకుంటే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**ములుగు, జూన్ 18, ప్రభాతవార్త :** నూతనంగా ములుగు ఎస్సైగా విధుల్లో చేరిన ఎస్సై వెంకటేశ్వర్లను కాంగ్రెస్ పార్టీ అనుబంధ బీసీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు టౌన్ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, జిల్లా కార్యదర్శి యాసం రవి కుమార్, జిల్లా అధికార ప్రతినిధి ఎండీ. అహ్మద్ పాషా తదితరులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం వార్త



మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# సాగుభూమికి హక్కుపత్రాలు ఇవ్వాలని వినతి



వెంకటాపురం(నూగూరు),ప్రభాతవార్త: మండల కేంద్రంలో స్థానిక తహశీల్దార్ కార్యలయం ఏదుట రిలే నిరహార దీక్షలు నిర్వహిస్తున్న కోమరం భీమ్ కాలనీ వాసులకి న్యాయం చేయలంటూ మంగళవారం నాడు గోండ్వానా సంక్షేమ పరిషత్ (జీఏస్పీ) రాష్ట్రకార్యదర్శి పూనెం సాయి మంత్రి సీతక్కను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ గత కోన్నేళ్ళుగా కోమరం భీం కాలనీ వాసులు సాగు చేసుకుంటున్న భూమిని దేవుడి మాన్యం పేరుతో గిరిజనేతరులు అక్రమించే ప్రయాత్నం చేస్తున్నారు అని దానికి స్థానిక అధికారులు వత్తాసు పలుకుతుతూ ఆదివాసీలకి అన్యాయం చేస్తున్నారు అని గత తోమ్మిది రోజులుగా రిలే నిరహార దీక్షలు చేస్తున్న స్థానిక తాహాశీల్దార్‌కి పట్టింపులేదని వారి సమస్యను అడిగి తెలుసుకునే ప్రయాత్నం కూడా చేయట్లేదు అని మంత్రికి వివరించారు ఈసందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడూతూ త్వరలో సమస్య పరిష్కరానికి కృషిచేస్తా అని హామీఇచ్చారు. ఈకార్యక్రమంలో జిఏస్పీ కార్యనిర్వహణ అద్యక్షుడు పూనెం ప్రతాప్, కోమరంబీమ్ కాలనీ వాసులు పాల్గోన్నారు.

# నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు...

## -మొట్టమొదటిసారిగా మంత్రిహోదాలో గిరిజన సమస్యలపై సమీక్ష

## -ఐటీడీఏ అధికారులు నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరిక

## -గిరిజనుల సమస్యలను వేగంగా పరిష్కరించాలని మంత్రి సీతక్క హుకుం

ములుగు క్రైమ్ ప్రభాతవార్త:

గత పదేళ్ళ కారు పార్టీ పాలనలో గిరిజనుల సంక్షేమం పట్ల నాటి ప్రభుత్వ పెద్దలు కాగితాలకే పరిమితమైన హామీలతో గిరిజనులను చిన్నచూపు చూశారు. ఐటీడీఏ నేడు ఈ దుస్థితిలో ఉండటానికి కారణం నాటి పాలకుల ఒంటెద్దు పోకడ నిర్ణయాలే ఆదివాసుల అభివృద్ధికి నిరోధకలుగా మారాయి. కోట్ల రూపాయల నిధులను ఐటీడీఏలో అధికారులు పందికొక్కుల మెక్కుతు, రూపాయి పనికి వంద రూపాయలు బిల్లులు పెట్టుకున్నా నాటి ప్రభుత్వం మౌనంగానే ఉంది. స్రపతి పనికి కమిషన్లు లెక్కలు కట్టే కమర్షియల్ కేటుగాళ్లకు ఐటీడీఏ కార్యాలయం ఆర్థిక రాజధానిలా అడ్డాగా ఉంది. చీపరు కట్టల కొనుగోలు మొదలుకొని కోట్ల రూపాయల కాంట్రాక్టు పనుల బిల్లుల చెల్లింపు వరకు బల్ల కొంద పైసల మూటలు పెట్టందే ఇక్కడ పెద్ద సారు కలం కదపరన్న విషయం బహిరంగమే... అయినా నాటి ప్రభుత్వం లెక్కలపై ఆరాలేదు. ఆడిట్ అధికారులు సహకారంతో నాకింత... నీకెంత... అనే విధంగా ఐటీడీఏ నిదులు అడ్డగోలుగా కొల్లగొట్టారు. పదేళ్లుగా గిరిజన గూడెలల్లో పేరుకుపోయిన అనేక సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దృష్టి సారించింది. ఈ సందర్భంగా మంగళవారం ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క గిరిజన సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి హోదాలో మొట్టమొదటిసారిగా ఐటీడీఏ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో జరిపిన ఈ సమావేశంలో అధికారులకు ముచ్చెమటలు పట్టించారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న అనేక సమస్యలు సత్వర పరిష్కారంపై చర్చించారు. ఐటీడీఏ కార్యాచరణ ప్రణాళిక సమీక్ష సమావేశంలో మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ యాదవ్, ఏటూరునాగారం ఏఎస్పీ మహేష్ బి.గితేలతో కలిసి నిర్వహించారు. ఐటీడీఏ కార్యాలయం తలుపు తట్టే ప్రతి ఒక్క గిరిజనుని సమస్యను తొందరగా పరిష్కరించాలన్నారు. ములుగు జిల్లాను అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలబెట్టాలని, విధి నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారికైనా శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరికలు చేశారు. త్వరలోనే ఐటీడీఏ పాలక మండలి సమావేశం ఏర్పాటు చేసి గిరిజన గూడేలల్లో నెలకొన్న అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. మంత్రి మాట్లాడుతూ.. గిరిజన సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రభుత్వం ఐటీడీఏ కార్యాలయాలను ఏర్పాటు చేసిందని త్వరలోనే ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పాలకమండలి సమావేశాన్ని ఏర్పాటు చేసి గిరిజనుల సమస్యలను పరిష్కరించడం కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, పనులు అత్యంత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని, ఎక్కడ అవినీతికి తావు లేకుండా పనులు జరగాలన్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో నడిచే పాఠశాలలు, వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని, వసతి గృహాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండాలని, కలుషిత ఆహారం తినడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే సంఘటనలు కనపడద్దన్నారు. ఐటీడీఏ పాఠశాలలో మెరుగైన మార్పులు రావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గిరిజనుల ఆరోగ్యం పట్ల వైద్య శాఖ అప్రమత్తంగా ఉండాలని, గుత్తి కోయా ప్రాంతాలలో ప్రత్యేకంగా హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, వరదల సమయంలో గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆసుపత్రులకు తరలించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఆశ, అంగన్వాడీల సమన్వయంతో పనిచేస్తు గ్రామాలలో వైద్య సదుపాయాలు కల్పించాలని గిరిజనులకు ఆరోగ్యంపై ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఐటీడీఏ కార్యాచరణ ప్రణాళిక సమీక్ష సమావేశంలో మంత్రి సీతక్క చేసిన హెచ్చరికలతో ఇకనైనా నిర్లక్ష్యపు అధికారుల పనితీరు మారుతుందేమోనని పలు ఆదివాసీ సంఘాలు ఎదురుచూస్తున్నాయి. ఎన్నో ఏళ్లుగా ఐటీడీఏలో పేరుకుపోయిన అనేక సమస్యల దస్త్రాలను మంత్రి సీతక్క దుమ్ము దులుపుతారని ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజనులు ఆశతో చూస్తున్నారు.





# ములుగు జిల్లా కలెక్టర్‌ను కలిసిన పీఆర్టీయుటీఎస్

## స్కావెంజర్లను నియమించాలని వినతి



ములుగు, జూన్ 18, ప్రభాతవార్త :

ములుగు జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన టి.ఎస్ దివాకరను పీఆర్టీయుటీఎస్ ములుగు జిల్లా శాఖ పక్షాన మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పీఆర్టీయుటిఎస్ జిల్లా అధ్యక్షులు కాసర్ల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వేం యాకుబ్ రెడ్డి, డీఈఓ జి. పాణిని, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు కలెక్టర్‌ను కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ములుగు జిల్లాలో స్కావెంజర్లు లేక పారిశుద్ధ్యం పరిశుభ్రత కోసం గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది చేత చేయించుటకై తగిన సూచనలు ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. అంతే కాకుండా పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన కోసం కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయుటీఎస్ ములుగు మండల అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య, రాష్ట్ర బాధ్యులు సానికొమ్ము ముకుందరెడ్డి, వెంకటాపూర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోకిల శ్రీరంగం, అడిచర్ల రాజయ్య, మండల బాధ్యులు బరిగల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేతనాలు త్వరగా ఇప్పించాలని మెట్స్ వినతి

*కారేపలి, జూన్ 18, ప్రభాతవార్త :*

తమకు వేతనాలు త్వరగా ఇప్పించాలని కోరుతూ కారేపల్లి మండల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మేట్స్ మంగళవారం ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు. మెట్స్ భూక్యా లక్ష్మణ్ మాట్లాడుతూ.... జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మండలంలో మొత్తం 70మంది మెట్స్ ఉన్నామని, తాము 3సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నామని, అయితే తమకు 2సంవత్సరాలుగా వేతనాలు లేక ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. పని ప్రదేశాలు దూరంగా ఉన్నా, కొండలు, గుట్టలు ఉన్నా ఉపాధి కూలీల హాజరు దృష్టిలో ఉంచుకొని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తాము విధులను సక్రమంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. 2సంవత్సరాలుగా జీతాలు లేకపోవడంతో తాము తమ కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అందుకే తమకు త్వరగా వేతనాలు ఇప్పించాలని ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో మెట్స్ గుగులోత్ దేవేందర్, తేజావత్ సురేష్, గుగులోత్ రాందాస్, ప్రసాద్, బానోత్ నాగేశ్వరరావు, రాందాస్, కురసం చైతన్య, రవి పాల్గొన్నారు.

# గో మాంసం పట్టుకున్న బీజేపీ శ్రేణులు

*కారేపలి, జూన్ 18, ప్రభాతవార్త :*

వివిధ ప్రాంతాలకు గోవు మాంసం తీసుకొని రవాణా చేస్తున్న ఇరువురిని బీజేపీ శ్రేణులు పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించిన సంఘటన మంగళవారం సింగరేణి మండలంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి బీజేపీ శ్రేణులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గాదెపాడు గ్రామంలో గో వధ జరిగిందని సమాచారం రావడంతో గ్రామానికి చెందిన బీజేపీ శ్రేణులు అక్కడికి వెళ్ళడంతో సదరు వ్యక్తి మాంసాన్ని బస్తాలో వేసుకొని ద్విచక్ర వాహనంపై వెళుతున్నట్లు సమాచారం అందింది. దీంతో వెంబడించిన బీజేపీ శ్రేణులు ఇల్లందు, కారేపల్లి ప్రదాన రహదారిపై గిద్దవారిగూడెం స్టేజి వద్ద ద్విచక్ర వాహనంపై ఉన్న ఇరువురిని మాంసమును పట్టుకొని కారేపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కారేపల్లి ఎస్ఐ నార్లపురం రాజారాం మాంసాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బీజేపి శ్రేణులు తురక నారాయణ, శ్రీకాంత్, దిలీప్‌లు మాట్లాడుతూ.... గోవులను చంపడం చట్టప్రకారం నేరమని ఈ విషాన్ని పరిగణలోకి తీసుకోకుండా ఇష్టారీతిన ఇలా చేయడం తగదన్నారు. దోవులను చంపిన వ్యక్తులపై కేసు నమోదు చేసి చట్టపరంగా కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తే ఎంతటి వరాఇనైనా ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు.

# టియుడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి

## మహాసభ కమిటీ సభ్యులు మొహిద్దీన్



*వైరా, జూన్18,ప్రభాతవార్త:*

రాష్ట్ర మహాసభలు ఈ నెల19,20 తేదీల్లో ఖమ్మం నగరంలో ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే తొలిరోజు మహాసభకు జిల్లా కమిటీ సభ్యులందరికి ఇదే మా ఆహ్వానం. సభ్యులందరూ ఉందయం 9గంటలకల్లా ఖమ్మం నగరంలో బైపాస్ రోడ్డు సమీపంలోని ఉషా హరి కన్వెన్షన్ హాల్ వద్దకు హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి. ఇదే వ్యక్తిగత ఆహ్వానంగా భావించగలరు. [illegible] ఇవ్వలేకపోయాం. అన్యధా భావించకుండా ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాల్సిందిగా మహాసభ జిల్లా కమిటీ సభ్యులు మొహిద్దీన్ తెలిపారు. సకాలంలో అందరూ హాజరు కాగలరని పేర్కొన్నారు.

# రైతుకు భరోసా సహాయం ఏది..?

**-పెట్టుబడి సహాయం కోసం రైతుల ఎదురుచూపులు**

**-వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్న రైతులు**

**-ఖరీఫ్ సీజన్ నుండి ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**-వానాకాలం సాగు పనులు ప్రారంభమైనా అందని పెట్టుబడి సహాయం**

*పరకాల-ప్రభాతవార్త:*

రైతులకు పంటల పెట్టుబడి సహాయం అందించి అప్పులు చేయకుండా ఆదుకునేందుకు 2018లో గత ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టింది. అయితే ఈ పథకం బాగానే ఉన్నా రాను రాను రైతులకు నిరుపయోగంగా మారే పరిస్థితులు నెలకొన్నాయి. రైతులు సాగు చేసుకోవడానికి ఈ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తే సాగుకు వాడుకునే అవకాశం ఉంటుంది. డిసెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఓటమి చెంది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో రైతు భరోసా పథకం కింద ఏడాదికి రూ.15వేలు పంట పెట్టుబడి సహాయాన్ని అందజేస్తామని హామీ ఇచ్చింది. దీనిని ఈ ఏడాది సీజన్ నుండి అమలు చేస్తామని ప్రకటించింది. కానీ సాగు పనులు ప్రారంభమైనప్పటికీ ఇంతవరకు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. ప్రభుత్వం దీని ఊసే ఎత్తకపోవడంతో పెట్టుబడి సహాయం వస్తుందో లేదో తెలియని పరిస్థితి నెలకొంది. పరకాల డివిజన్ రైతులు మాత్రం రైతు భరోసా కోసం ఎదురు చూస్తున్నారు. గత ప్రభుత్వం రైతుబంధు పేరుతో ఎకరానికి రూ.5వేల చొప్పున ఏడాదికి రెండు సీజన్‌లో పంట పెట్టుబడిని అందజేసేది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దీనిని కొనసాగించి మొన్నటి ఎండాకాలం సీజన్‌లో పాత విధానంలోనే రైతులకు పెట్టు బడిని అందజేసింది. అయితే రైతు భరోసా పథకం కింద ఖరీఫ్ సీజన్ నుండి రైతులకు ఏడాదికి రూ.15వేలు ఇవ్వాల్సి ఉంది. పెట్టుబడి డబ్బులు ఇంకా రాకపోవడంతో రైతులు సొంతంగా విత్తనాలు, మందులు ఎరువులు కొనుగోలు చేస్తున్నారు. చాలామంది రైతులు సాగు పనులు ప్రారంభించారు. చిన్న, సన్నకారు రైతులకైనా పెట్టుబడి సహాయాన్ని అందజేయాలని కోరుతున్నారు.

## గిరిజన బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన దుర్మార్గుడిని ఎన్‌కౌంటర్ చేయాలి

**-లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్**

*నర్సంపేట, ప్రభాతవార్త*

హైదరాబాద్‌కు బ్రతుకుదెరువుకోసం పోయి జీవిస్తున్న గిరిజన కుటుంబానికి చెందిన 12 సంవత్సరాల వసంత అనే బాలికను ఎత్తుకెళ్లి అత్యాచారం చేసి పెట్రోల్‌పోసి తగలపెట్టిన దుండగున్ని రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌కౌంటర్ చేయలని లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజక వర్గంలోని మరిపేడ శివారులోని లక్ష్మీతండాకు చెందిన బానోతు నగేష్ కుటుంబ సభ్యులతో బ్రతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వెళ్లి అక్కడ మియా పూర్‌లోని నడిగడ్డతండాలో నివాసం ఉంటున్నాడు. రోజువారి కూలి పనిచేసుకొని జీవనం గడుపుతున్నారని వారికి 12 సంవత్సరాల వసంత అనే కూతురు ఉందన్నారు. అదే తండాలో కిరాణం షాపుకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన వసంత తిరిగి రాకపోవడంతో తల్లి దండ్రులకు అనుమానం వచ్చిందన్నారు. చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో వెతకగా ఓ కసాయి దుర్మా ర్గుడు అమ్మాయిని తీసుకెళ్లి బలవంతంగా అత్యాచారం చేసి



పెట్రోల్‌పోసి తగుల పెట్టాడన్నారు. అభం శుభం తెలియని గిరిజన బాలికను పొట్టనపెట్టుకున్న కామాందున్ని రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రజాక్షేత్రంలో ఎన్‌కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. నిరుపేద గిరిజన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## ఒక్కసారన్న వచ్చిపోవమ్మ వానమ్మ

**-వర్షాల కోసం వెయి కళ్లతో ఎదురుచూస్తున్న రైతన్నలు**

**-అష్టకష్టాలతో దుక్కులు దున్నిన రైతులు**

**-ఆకాశంవైపు చూస్తున్న రైతన్న**

*మహబూబాబాద్, జూన్18, ప్రభాతవార్త*

రోహిణి కార్తె అయిపోవడంతో మృగశిరకార్తెలో వర్షాలు పడుతాయని రైతన్నల ప్రగాఢ నమ్మకం. మృగశిర కార్తె వచ్చిన సందర్భంగా చిదుర మొదరు జల్లులు పడడంతో రైతన్నలు దుక్కులు చేసుకొని విత్తనాలు నాటుకున్నారు. అయితే ఈ కార్తెలో వర్షాలు తప్పకుండా పడుతాయనే నమ్మకంతో రైతన్న అప్పులు చేసి మరీ పత్తి విత్తనాలు విత్తుకోగా అప్పటి నుండి నేటి వరకు ఒక్క వర్షం కూడా రాకపోవడంతో పత్తిగింజలు మొలవకుండా భూమిలోనె మాడిపోయాయి. భూగర్భ జలాలు ఎండిపోవడంతో బావుల్లో నీరు కూడా అడుగంటిపోయింది. దీంతో రైతన్నలు బాధ వర్ణణాతీతం. ఒక్క సారన్న వచ్చిపోవమ్మ వానమ్మ అంటూ ఆకాశంవైపు చూడడం తప్ప తాము చేయగలిగిందేమి లేదని రైతన్నలు దిగులు



చెందుతున్నారు. కార్తె చివరి రోజుల్లోనైనా వర్షం పకడపోతుందా అని రైతన్నలు గంపెడాశతో ఎదురు చూస్తున్నారు. ఏది ఏమైనా రైతన్న అప్పులు చేసి మరీ పంటు సాగుచేస్తున్నా వరణుడు కరుణించకపోతే రైతులు అప్పుల ఊబిలో కురుకపోకతప్పదు.

## ప్రాణం ఉన్నంత వరకు ప్రజాసేవకు పునరంకితమవుతాను

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-రూ.1,30కోట్ల నిధులతో నిర్మించిన కళాశాల భవనం ప్రారంభోత్సవం**

**-బాలికలు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి..**

*చిట్యాల, జూన్ 18, ప్రభాతవార్త*



ఎమ్మెల్యేగా తనకు ప్రజలు ఇచ్చిన హామీ మేరకు ప్రాణం ఉన్నంతవరకు ప్రజాసేవకు పునరంకితమవుతానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. మండలకేంద్రంలోని కస్తూరిబా గాంధీ ఆశ్రమ పాఠశాలలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళశాల నిర్మాణాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ సుమలత అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. తొలుత గ్రామపంచాయతీ కార్యాలయం నుండి విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, మండల నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు, అనంతరం ర్యాలీగా ఎమ్మెల్యే కళశాల భవనానికి చేరుకొని నూతన భవన నిర్మాణానికి లంచ్ నెంబర్ శంకుస్థాపన



చేశారు. తరగతి గదులను ప్రారంభించారు. పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని కోత్తూరి అంజన 10/10జీపిఏ మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలవడంతో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సమావేశంలో తాసీల్దార్ ఎండి ఖాజా మోహియోద్దీన్, జిల్లా పరీక్షల నియంత్రణ అధికారి రవీందర్ రెడ్డి, ఏంఈఓ కోడెపాక రఘుపతి, ఎంపిటీసీలు కట్కూరి పద్మ-నరేందర్, దెబ్బేట అనిల్, కో ఆప్షన్ సభ్యుడు ఎండి రాజ్ మహమ్మద్, అమ్మఆదర్శ పాఠశాల ఛైర్మన్ కోకక్కుల ఉమ సదానందం, డిసిసి ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీ కృష్ణ, మండల అధ్యక్షుడు తిరుపతి, మాజీ సర్పంచ్‌లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డీఎం

*పరకాల, జూన్ 18, ప్రభాతవార్త*

నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పరకాల డిపో మేనేజర్ రవీచందర్ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి 4 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందని ఆయన చెప్పారు. డిపో పరిధిలోని ప్రయాణికులు తమ సమస్యలను నేరుగా తెలపవచ్చని సలహాలు, సూచనలు కూడా ఇవ్వొచ్చని ఆయన చెప్పారు. 7382926174 ఫోన్ నెంబర్ ద్వారా ప్రజలు మాట్లాడొచ్చని తెలిపారు.

## విత్తనాల విక్రయాల్లో అలసత్వం వహిస్తే చర్యలు

**ఏడిఏ నరెడ్ల శ్రీధర్**

*వెంకటాపురం(నూగూరు), జూన్18, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో విత్తనాలు విక్రయాలు జరిపై దుకాణాలల్లో మంగళ వారం నాడు ఏడిఏ శ్రీధర్ అద్వర్యంలో తనీఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ విత్తనాల అమ్మకాలు అధీకృత డీలర్లే అమ్మకాలు జరపాలని, అమ్మకాలు జరిపిన విత్తనాలకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని రైతులుకూడా కోనుగోలు తర్వాత విధిగా రశీదు పోందాలన్నారు. విత్తనాలు అధిక ధరలకు అమ్మకాలు ఎవరు అయిన జరిపితే స్దానిక వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకురావాలని అధిక ధరలకి అమ్మకాలు జరిపితే శాఖపరమైన కఠినచర్యలు ఉంటాయి అన్నారు. విత్తనాలు కోనుగోలు చేసే ముందు రైతులు లేబిలింగ్, తయారుదారుల వివరాలు సరిగా ఉన్నాయో లేదో చూసిన తర్వతే కోనుగోలు చేయాలని సూచించారు. ఈకార్య క్రమంలో అయన వెంట మండల వ్యవసాయఅధికారి జి.నరసింహా రావు, వ్యవసాయ విస్తరణ అధికారి శ్యామ్ పాల్గోన్నారు.

## త్రాగునీటి కష్టాలతో ఇబ్బందులు పడుతున్న తండావాసులు

*బయ్యారం, ప్రభాతవార్త*



మిషన్ భగీరథ నీళ్ల గత ఆరు నెలల నుండి రావడం లేదని మండలం లోని కొత్తపేట ఎస్టీ కాలనీ హేమ్లతండా మహిళలు మంగళవారం మిషన్ భగీరథ అధికారిని నిలదీశారు. అసలే వేసవికాలం కావడంతో ఒ ప్రక్క విపరీతమైన ఎండలు, మరోపక్క త్రాగునీటి కష్టాలతో తీవ్ర ఇబ్బందులు పడుతూ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా అధికారులు నిమ్మకునీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. కొత్త ప్రభు త్వం ఏర్పడితే తమ కష్టాలు తీరిపోతాయని బావించినా మా ఆశలు నిరాశలు గానే మిగిలిపోతున్నాయని వారు వాపోయారు. ఇప్పటికైనా సంబ ంధిత అధికారులు చొరవ తీసుకొని నీటి కష్టాలను తీర్చాలని వారు కోరుతున్నారు.

## ఆఫ్‌లైన్ గ్రాండ్ టెస్ట్‌కు దరఖాస్తు చేసుకోండి

*జనగామ టౌన్, జూన్ 18 ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రభ్తువం నిర్వహించే గ్రూప్-2 పరీక్షకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులకు బీసీ స్టడీ సర్కిల్ హన్మకొండ జిల్లా ఆధ్వర్యంలో ఆఫ్‌లైన్ గ్రాండ్ టెస్టులను నిర్వహిస్తున్నట్లు స్టడీసర్కిల్ డైరెక్టర్ డా. ఎంపీవి. ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపినట్లు జనగామ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి బి.రవీందర్ తెలియచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హన్మకొండలోని బీసీ స్టడీ సర్కిల్‌లో జూలై 8, 9, 15,16,22, 23, 30,31తేదీలలో ఉదయం 10గంటల నుంచి 12.30గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 1.30గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు నిర్వహిస్తున్నట్లు వివరించారు. టెస్టులకు హాజరయ్యే జనగామ జిల్లాకు చెందిన ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ ద్వారా జూలై 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 040-24071178 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# ప్రతి ఇంటినుంచి విధిగా చెత్త సేకరించాలి

**నగరంలో మెరుగుపడ్డ శానిటేషన్ నిర్వహణ**

**శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, సూపర్ వైజర్లతో సమీక్షా సమావేశం**

**నగర మేయర్ గుండు సుధారాణి, బల్దియా కమిషనర్**

*పోచమ్మ మైదాన్, జూన్ 18, ప్రభాతవార్త*



బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో మంగళవారం శానిటరీ ఇన్స్ పెక్టర్‌లు, శానిటరీ సూజర్‌వైజర్లతో శానిటేషన్ నిర్వహణ తీరు, పురోగతిపై ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి సమీక్షించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ బల్దియా పరిధిలో ప్రతి గృహం నుంచి విధిగా చెత్త సేకరణ జరగాలని, ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, ఈ ప్రక్రియలో సిబ్బందితో పాటు ప్రజల భాగస్వామ్యం అందిస్తే శానిటేషన్ ప్రక్రియ ఆశాజనకంగా కొనసాగుతుందని అన్నారు. అంతర్గత డ్రైన్‌లు శుభ్రంగా లేవని ఫిర్యాదులు వస్తున్నాయని, శానిటేషన్ సంబంధ అంశాలపై ఎస్ఐలు దృష్టి సారించాలని, ప్లాస్టిక్ మహమ్మారిని నియంత్రించాలని అవసరం ఉందని, ఇందుకోసం ప్రత్యేక ప్లాస్టిక్ ఎన్‌ఫోర్స్ మెంట్ బృందాల ద్వారా అరికట్టాలని అన్నారు. సిబ్బంది చిత్తశుద్ధితో పని చేసినపుడే శానిటేషన్ ఆశాజనకంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. నగరంలోని స్లమ్ ఏరియాలో డ్రైన్ల క్లీనింగ్ సరిగ్గా జరకపోవడం వల్ల లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయని, ఓపెన్ ప్లాట్సు లో చెత్తచెదారంతో నిండి ఉంటే పెనాల్టీలు విధించాలని, లేని పక్షంలో బల్దియా ద్వారా శుభ్రం చేసి వారి నుంచి జరిమానా వసూలు చేయాలని అన్నారు. బల్దియా కమిషనర్ మాట్లాడుతూ శానిటరీ ఇన్స్ పెక్టర్లు వారికి కేటాయించిన డివిజన్ల వారీగా ఎంత విస్తీర్ణంలో డ్రైనేజీ ఉంది ఆ డివిజన్‌లో ఇప్పటివరకు పూర్తి చేసిన డ్రైన్ క్లీనింగ్ విస్తీర్ణం ఎంత, ఆ డివిజన్లలో ఉన్న చెత్త తరలింపు వాహనాలు ఎన్ని, సిబ్బంది అటెండెన్స్ స్థితిగతులు, కంపాక్టర్ డంపర్ బిన్‌లు, స్వచ్ఛ ఆటోల పనితీరు, రోడ్డు క్లీనింగ్ తదితర అంశాలపై రివ్యూ నిర్వహించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకునే ప్రాంతంలో సిసి టివి పుటేజీ ఉన్న ప్రాంతం ఎంచుకోవాల్సి ఉంటుందని, అలాంటి అటెండెన్స్ ప్రాంతాలను మాత్రమే ఎస్ఐలు గుర్తించాలని, అక్రమ డంపింగ్ తొలగించడానికి ప్రత్యేకంగా 2,3 వాహనాలను కేటాయించాలని సిఎంహెచ్ఓను ఆదేశించారు ప్రతి డివిజన్‌లో ఫాగింగ్ కొనసాగే విధానంపై శానిటరీ ఇన్స్ పెక్టర్లకు అవగాహన ఉండాలని, కాంప్యాక్టర్లు డంపర్ బిన్‌ల నుంచి చెత్తను తొలగించే క్రమంలో జియో ట్యాగ్‌తో కూడిన ఫొటోలను పంపిచాలని డిప్యూటీ కమిషనర్లు కూడా క్షేత్రస్థాయిలో శానిటేషన్ నిర్వహణ తీరును పరిశీలిస్తారని, శానిటేషన్ నిర్వహణ విధానాన్ని మరింత పటిష్టం చేయడానికి శానిటేషన్ ఇన్స్ పెక్టర్లు జవాన్లను పిహెచ్ వర్కర్లను బాధ్యులను చేస్తూ వివిధ శానిటేషన్ అంశాలను సమర్ధవంతంగా నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుందని, భవిష్యత్‌లో ఏదైనా శానిటేషన్ సంబంధ అంశంలో వైఫల్యం తలెత్తితే సంబంధిత అధికారులను, సిబ్బందిని బాధ్యులు చేయడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా.రాజేష్, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్ ఎలక్ట్రికల్ ఈఈ సంజయ్ కుమార్, శానిటరీ సూపర్ వైజర్లు సాంబయ్య, పసునూరి భాస్కర్, నరేందర్, శానిటరీ ఇన్స్ పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకేంద్రాల్లో వైద్యులు అందుబాటులో ఉండాలి

**- ధరణి పెండింగ్ దరఖాస్తుల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి**

**- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జిల్లాలోని జఫర్‌గడ్ మండలంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా క్షేత్రస్థాయిలో మంగళవారం పర్యటన చేపట్టారు. ఈనేపథ్యంలో తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా సందర్శించి ధరణి రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తుల నమోదు ప్రక్రియను పర్యవేక్షించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ధరణి దరఖాస్తుల నమోదులో ఎటువంటి అలసత్వం వహించరాదని, నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే పెండింగ్ దరఖాస్తులను ప్రణాళికాబద్ధంగా ప్రత్యేక కార్యాచరణలో పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా దరఖాస్తుల స్కానింగ్, తదితర ఆధారిత డాక్యుమెంట్‌ల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు.

**- ఇంటింటి నల్లా కనెక్షన్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి..:**

జఫర్‌గడ్‌లో మిషన్‌భగీరథ కింద ఇంటింటి నల్లా కనెక్షన్ల సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఇంటింటి నల్లా కనెక్షన్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి కలెక్టర్ సూచించారు. సంబంధించిన వివరాలను యాప్‌లో సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే ఇంటి సభ్యులతో కలెక్టర్ మాట్లాడారు. మీకు ప్రతీ రోజు మంచినీరు సరిగా వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

**- విధులకు రాని వైద్యులపై షోకాజ్‌నోటీసులు జారీచేయాలని ఆదేశం..:**

జఫర్‌గడ్‌లోని 30పడకల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాసా ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆస్పత్రిలోని వైద్యులు, సిబ్బందికి సంబంధించిన రిజిస్టర్‌లను తనిఖీచేసి విధులకు రాని వైద్యులపై చర్యలు చేపట్టి వారికి షోకాజ్‌నోటీసులు జారీచేయాలని ఆదేశించారు. అలాగే ఆస్పత్రి వైద్యులు సిబ్బందితో సమావేశమై తగు సూచనలు చేశారు. ప్రతీరోజు విధులకు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. లేని పక్షంలో కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆరోగ్య కేంద్రాలకు వచ్చే పేషెంట్లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వైద్యులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. ఆస్పత్రిలో ఔషధాలు, కావాల్సిన సామాగ్రి సరిపడ నిల్వలు ఉండేలా చూసుకోవాలన్నారు. సంబంధిత వైద్యులు, సిబ్బంది వివరాలను రిజిస్టర్‌లలో ఫోన్ నంబర్‌లతో సహా నమోదుచేసి పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు.



**- కేజీబీవీ పాఠశాల హాస్టల్ సందర్శన..:**

స్థానిక కేజీబీవీ పాఠశాల, హాస్టల్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగ వంట గదిని తనిఖీచేసి తగిన జాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు. అలాగే అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించి చేపట్టిన మౌళిక వసతులను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. అదేవిధంగా విద్యార్థులకు యూనిఫాంలను కలెక్టర్ అందచేశారు.

**- తిమ్మంపేట జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల సందర్శన..:**

మండలంలోని తిమ్మంపేట జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సందర్శించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనులను పర్యవేక్షించి పెండింగ్‌లో ఉన్న మిగిలిన మరమ్మతుల పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనపథకం కింద విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన శుచి రుచికరమైన భోజనాన్ని అందించాలని సూచించారు. అలాగే బడిబాట కార్యక్రమంలో భాగంగా బడి ఈడు బడి బయట చిన్నారులను బడిలో చేర్పించాలని ఉపాధ్యాయులకు తెలిపారు.

**- వైద్యులు ప్రతీరోజు ఆస్పత్రిలో అందుబాటులో ఉండాలి..:**

స్టేషన్‌ఘన్‌పూర్‌లోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆస్పత్రిలో ఓపీ సేవలను 200లకు పైగా పెంచాలని సూచించారు. ప్రతీరోజు వైద్యులు ఆస్పత్రిలో అందుబాటులో ఉండాలని, లేదంటే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. శాంపిల్ రక్తనమూనాలను సక్రమంగా సేకరించాలని తెలిపారు. తనిఖీలో ఆయనవెంట ఆర్డీవో వెంకన్న, డీఈవో కె.రాము, తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, ఆర్ఐ అనిల్, ఎంపీడీవో సుమన్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## బీర్ బాటిల్‌తోనె డ్యూటి

**-కార్యాలయాన్నె అడ్డాగా మార్చుకున్న ఉద్యోగి**

**-జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో వెలుగుచూసిన వైనం**

**-ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన దృశ్యం**

*మహబూబాబాద్,జూన్18,ప్రభాతవార్త*



జిల్లాలోని రవాణాశాఖలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగి మందులేకుండా డ్యూటి చేయడు అనడానికి ఇదే నిదర్శనం. ఆఫిస్ పనిమీద వచ్చిన వారు సాయంత్రం ఖర్చులకు చూసు కుంటాం అంటేనే వారి ఫైల్ కదులు తుంది. ఇలా కార్యాలయాన్నె మందు సేవించడానికి అడ్డాగా మార్చుకొని వృత్తిని కొనసాగిస్తున్నాడు. ఎప్పుడు త్రాగాలనిపిస్తే అప్పుడే తెప్పించుకొని టేబుల్‌పై పెట్టుకొని నన్ను అనేవారు ఎవరూ లేరు అంతా నా ఇష్టం అనే విధంగా వ్యవహరిస్తుండేవాడు. కార్యాల యంలో ఇతనే కాకుండా ఇతనితోపాటు మరి ఇంకేవరైనా ఉన్నారా అని అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి. అయితే ఇదంతా ఆఫిస్ బాస్‌కు తెలియకుండా జరుగు తుందా..! అనే అనుమానాలు పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఈ మందు బాబుపై ఉన్నతాధికారులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## నూతన కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టీఎన్‌జీవోస్

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*



హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ పీ.ప్రావీణ్య ఐఎఎస్‌ని మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా టీఎన్‌జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పూల మొక్క, నోట్ బుక్స్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని మీ మార్గ దర్శకత్వంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేస్తామని అభివృద్ధిలో జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సమోయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కేంద్ర సంఘ నేతలు శ్యాంసుందర్, మేయిజ్ లక్ష్మీప్రసాద్, జిల్లా నేతలు రాజమౌళి, సలీం, సురేష్, రాజేష్ ఖన్నా, రాంప్రసాద్, రాజమణి, భగవాన్‌రెడ్డి, అనుప్, ప్రణయ్, పృథ్వి, శ్రీనివాస్, శ్రీధర్, సుధాకర్, మిస్బా, హమీద్, తదితరులు పాల్గొన్నారు.

## వంగర పిహెచ్‌సిని తనిఖీ చేసిన ఢిల్లీ బృందం

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*



మాజీ ప్రధాని పివి స్వగ్రామ పిహెచ్‌సిని ఢిల్లీ బృందం తనిఖీ చేశారు. మంగళ వారం ఢిల్లీ బృందం వంగర పిహెచ్‌సిలోని ఆసుపత్రి నిర్వహణ భవనము చికిత్స పొందుతున్న వారికి సౌక ర్యాలు, క్షయ, ఎయిడ్స్, మలే రియా, షుగర్, బిపితో పాటు వివిధ రకాల గుర్తించి చికిత్స పొందిన వారి వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ బృంద సభ్యులైన కిరణ్ రెడ్డి, వరుణ్ తేజ్, భవాని, జిల్లా వైద్యాధికారి సాంబశివరావు, జిల్లా అక్షయ వైద్యాధికారి నిమబిందు, వంగర వైద్యులు రెహమాన్, రుబీనా తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల ఎంపికకు సిద్ధం కావాలి

*జనగామ టౌన్, జూన్ 18 (ప్రభాతవార్త) :* స్పోర్ట్స్ స్కూల్ నాల్గవ తరగతిలో ప్రవేశాలకొరకు విద్యార్థిని విద్యార్థులు ఎంపికకు సిద్ధం కావాలని జిల్లా యువజన క్రీడల అధికారి వెంకట్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ నాల్గవ తరగతిలో ప్రవేశాల కొరకు మండలస్థాయిలో ఈనెల 21వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఎంపిక కార్యక్రమం చేపట్టిందని మండలస్థాయిలో ఎంపికైన వారికి ఈనెల 29న జిల్లాస్థాయిలో ధర్మకంచలోని మినీస్టేడియంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్పోర్ట్స్ స్కూల్ ఎంపికకు విద్యార్థుల ఎత్తు, బరువు, 30మీటర్ల ఫ్లయింగ్‌స్టార్ట్, స్టాండింగ్ బోర్డ్‌జంప్, 800మీటర్ల రన్, 6/10మీటర్ల షటిల్ రన్, మెడిసిన్ బాల్పుట్, వెర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటి టెస్ట్ వంటి అంశాలలో ఉత్తీర్ణులు అవ్వాలని తెలియచేశారు. స్పోర్ట్స్ స్కూల్‌లో చేరే విద్యార్థులు 2015, సెప్టెంబరు 1 వతేదీ నుంచి 2016, ఆగస్టు 31మధ్య జన్మించి ఉండాల న్నారు. సమర్పించాల్సిన ధ్రువీకరణ పత్రాలు ప్రస్తుతం చదువుతున్న స్కూల్ నుంచి స్టడీ సర్టిఫికేట్ తీసుకోవాలని, అదేవిధంగా డేట్ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. ప్రస్తుతం దిగిన 10పాస్‌ఫోటోలు, మూడవ తరగతి ప్రోగ్రెస్ కార్డు,ఆధార్‌కార్డు, కులధ్రువీకరణ పత్రం వంటి ధ్రువీకరణ పత్రములతో అర్హతగల విద్యార్థులు జిల్లాస్థాయిలో జరిగే ఎంపికకు ఈనెల 29వ తేదీన ఉదయం 8.30గంటలకు ధర్మకంచలోని మినీస్టేడియంలో హాజరు కావాల్సిందిగా కోరారు.

జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం



## బాలల హక్కులు కాపాడాలి

*పాలకుర్తి, జూన్ 18 (ప్రభాతవార్త) :*




పాలకుర్తి మండలకేంద్రంలో రాజ్యాంగం బాలలకు కల్పించిన హక్కులు కాపాడాలని బాలల హక్కుల సంరక్షణ సంస్థ వ్యవస్థాపకులు ఎదవెల్లి సోము పాలకుర్తి ఎస్ఐ ప్రసన్నకుమార్‌కు వినతిపత్రం అందచేశారు. సుల్తానాబాద్‌లో జరిగిన సంఘటనను గుర్తుచేస్తూ మండలంలో ఇటుకబట్టీలలో బాలికలకు ఎలాంటి రక్షణ లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. 18లోపు బాలబాలికలకు రక్షణ కల్పించాలని ఈసందర్భంగా కోరారు.

## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో అష్టదళ పాదపద్మారాధన పూజ

*చిల్పూర్, జూన్ 18 (ప్రభాతవార్త) :*



చిల్పూర్ మండలకేంద్రంలో అత్యంత ప్రసిద్దిగాంచిన శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో మంగళవారం పురస్కరించుకుని శ్రీ స్వామివారికి అష్టదళ పాదపద్మారాధన పూజ, బంగారు పుష్పాలతో అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి బి.లక్ష్మీప్రసన్న, కమిటీచైర్మన్ మామిడాల యాదవరెడ్డి, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, రమేష్, వీరన్న, రాజశేఖర్, విశాల్, ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సెలూన్లకు 250యూనిట్ల ఉచిత విద్యుత్‌ను కొనసాగించాలి

*జనగామ టౌన్, జూన్ 18 (ప్రభాతవార్త) :* సెలూన్లకు గత ప్రభుత్వం ఇచ్చిన 250యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు జరుగుతున్న షాపులకు అదేవిధంగా కొనసాగించాలని జనగామ జిల్లా నాయిబ్రాహ్మణసంఘం నాయకులు కోరారు. జనగామ జిల్లా నాయిబ్రాహ్మణ సంఘం కార్యాలయంలో మంగళవారం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అభినాష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి నాయిబ్రాహ్మణుల సమస్యలపై పలు విజ్ఞాపనలు చేయడం జరిగింది. ఇందులో భాగంగా సెలూన్లకు గత ప్రభుత్వం ఇచ్చిన 250యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు జరుగుతున్న షాపులకు బిల్లులు కట్టాలని ఒత్తిడిచేస్తూ కరెంటు కట్ చేస్తున్నారని, ఇటువంటి ఇబ్బందులు కలుగ చేయవద్దని కోరారు. అలాగే నాయిబ్రాహ్మణ ఫెడరేషన్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేసి పాలకమండలి నియమించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయిబ్రాహ్మణులకు తగిన వాటా కల్పించాలని, సొసైటీలకు ఎన్నికలు జరిపి రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. సమావేశంలో జిల్లా కోశాధికారి అరిగెల శ్రీరాం, సలహాదారు లక్ష్మీనారాయణ, ప్రభాకర్, జిల్లా నాయకులు జూలూరి వేణు, హరినాథ్, కిష్టయ్య, శ్రీనివాస్, బాలరాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అర్థశాస్త్ర విభాగంలో చంద్రశేఖర్‌కు డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 18 (ప్రభాతవార్త) :*



కాకతీయ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగం పరిశోధకుడు పబ్బు చంద్రశేఖర్‌కు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహచారి డాక్టరేట్‌ను ప్రకటించారు. డాక్టర్ పబ్బు చంద్రశేఖర్ "అన్ అప్రైజల్ ఆఫ్ కో-ఆపరేటివ్స్ విస్ ఏ విస్ రూరల్ డెవలప్మెంట్ ఎ స్టడీ ఇన్ సెలెక్ట్ డిస్ట్రిక్ట్స్ ఆఫ్ తెలంగాణ" అనే సిద్ధాంత గ్రంథాన్ని అర్థశాస్త్ర విశ్రాంత ఆచార్యులు శాతవాహన యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ఆచార్య మహ్మద్ ఇక్బాల్ అలీ పర్యవేక్షణలో పూర్తిచేశారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం శనిగరం గ్రామానికిచెందిన డాక్టర్ చంద్రశేఖర్ ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అర్థశాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. డాక్టర్ చంద్రశేఖర్‌ను పలువురు అధ్యాపకులు విద్యార్థులు పరిశోధకులు అభినందించారు.

## ఓపీఆర్ఎస్ కౌంటర్ నిర్వాహణకు దరఖాస్తుల ఆహ్వానం

*మణుగూరు, (ప్రభాతవార్త), జూన్ 18 :* మణుగూరు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో సురక్షాబస్టాండ్ నందు గల ఓపీఆర్ఎస్ కౌంటర్ నిర్వహించుటకు ఔత్సాహికుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ స్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సొంత ఖర్చులతో మ్యాన్‌పవర్, కంప్యూటర్, ప్రింటర్స్, స్టేషనరీతో 24/7 కౌంటర్ నిర్వహించాలని, కౌంటర్ రెంట్ కమిటీ పిలిచిన రోజు కోట్ చేయాలని, ఎవరైతే ఎక్కువ రెంట్ కోట్ చేస్తారో వారికే కౌంటర్ కేటాయించడం జరుగుతుందన్నారు. టికెట్ల అమ్మకంపై ఏటీబీ ఏజెంట్ కమిషన్‌ను వర్తింపజేయడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల వారు ఈ నెల 24లోగా దరఖాస్తులను డిపో మేనేజర్ కార్యాలయం నందు అందజేయాలని ఆయన తెలిపారు.

## ప్రతి దరఖాస్తుకు విచారణ తర్వాతే సర్టిఫికెట్లు

*పినపాక, జూన్ 18, (ప్రభాతవార్త)* కుల ధ్రువీకరణ పత్రాల జాప్యంలో తనపై వస్తున్న ఆరోపణలను మండల తహసీల్దార్ సూర్యనారాయణ ఖండించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన తహసీల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ క్రిస్టియన్ మతంలో ఉంటూ చర్చీలకు వెళ్లే వారిని గుర్తించి ఎస్సీ సర్టిఫికెట్లు కాకుండా బిసి-సి సర్టిఫికెట్లు మంజూరు చేస్తామని తెలిపారు. గ్రామంలో నుంచి చర్చికి వెళ్లే వారి లిస్టు ముందుస్తు తీసుకున్నామని ఆయన తెలిపారు. సంబంధిత రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసిన అనంతరమే సర్టిఫికెట్లను జారీ చేస్తున్నామని తెలిపారు. విచారణ చేసే నేపథ్యంలో కొంచెం ఆలస్యం అవుతుందేతప్ప నిర్ణీత గడువులోగానే సర్టిఫికెట్లు అందిస్తున్నామని తెలిపారు. తనపై వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు తెలిపారు. క్రిస్టియన్ మతంలో కొనసాగుతున్న వారికి ఎస్సీ సర్టిఫికెట్లు ఇవ్వడం కుదరదని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారికి బిసి-సి సర్టిఫికెట్లు అందిస్తున్నట్లుగా తెలిపారు.

## దానధర్మట్రస్ట్ ఆహారప్యాకెట్లు పంపిణీ

*మణుగూరు, (ప్రభాతవార్త), జూన్ 18 :*



మణుగూరు దానధర్మట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం అశ్వాపురం మండలం కుమ్మరిగూడెంలోని వలస ఆదివాసీ గ్రామస్తులకు ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్‌చైర్మన్ గంటా రాధ, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

*రఘునాథపల్లి, జూన్ 18 (ప్రభాతవార్త) :* రఘునాథపల్లి మండలకేంద్రంలోని 132కెవి సబ్‌స్టేషన్‌లో నేడు(బుధవారం) జరుగు అత్యవసర మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని జనగామ డివిజన్ ఇంజనీర్ ఆపరేషన్ లక్ష్మీనారాయణరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మండలకేంద్రంలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రఘునాథపల్లి, కంచనపల్లి, గబ్బెట,కోమల్ల, నిడిగొండ, అశ్వరావుపల్లి, ఖిలాషాపురం, కుందారం, వడిచర్ల సబ్‌స్టేషన్‌లకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని, రైతులు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## సివిల్ సర్వీసు-2025 పోటీపరీక్షకు లాంగ్‌టర్మ్ ఉచిత శిక్షణ

*జనగామ టౌన్, జూన్ 18 (ప్రభాతవార్త) :* సివిల్ సర్వీసు-2025సంవత్సరంలో పరీక్ష వ్రాసే అభ్యర్థులకు బీసీ స్టడీ సర్కిల్ హన్మకొండ జిల్లా ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ ఎం.పి.వి.ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నట్లు జనగామ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి బి.రవీందర్ తెలియచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లా/ హన్మకొండ జిల్లా కు చెందిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా చేసుకోవాలని కోరారు. డిగ్రీ పాసై శిక్షణ పొందగోరు అభ్యర్థులు జూలై 3వ తేదీలోగా తమపేర్లను వెబ్‌సైట్ లో నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 040-24071178ద్వారా సంప్రదించాలని కోరారు.

## ఒకరికి బదులు మరొకరు పరీక్ష రాస్తున్న ఇద్దరు విద్యార్థులపై కేసునమోదు

*జనగామ టౌన్, జూన్ 18 (ప్రభాతవార్త) :* ఒకరికి బదులు మరొకరు పరీక్ష రాస్తున్న ఇద్దరు విద్యార్థులపై కళాశాల ప్రిన్సిపల్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సంఘటన జనగామ జిల్లాకేంద్రంలో నెలకొంది. సంఘటనకు సంబంధించిన ఎస్ఐ సృజన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మంగళవారం జనగామ జిల్లాకేంద్రంలోని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓపెన్ డిగ్రీ మొదటి సంవత్సరం బీకాం ఇంగ్లీష్ పరీక్ష ఒకరికి బదులు మరొకరు అలా ఇద్దరు విద్యార్థులు మాల్ ప్రాక్టిస్ చేయడం జరిగిందని తెలిపారు. కొప్పుల సంధ్య బదులుగా వెలిశాల మమత, ఎండి విజయ్ బదులుగా ఎస్.రవికుమార్ పరీక్ష రాస్తు పట్టుబడడం జరిగిందన్నారు. వీరి అందరిది భువనగిరి మండలం అని, కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య చేసిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేయడం జరిగిందన్నారు.

# మాదన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు బడిబాట ర్యాలీ

నర్సంపేట, జూన్ 18, ప్రభాతవార్త



మాదన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులచే బడిబాట ర్యాలీని మంగళవారం నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలూరు రామచంద్రు తెలిపారు. విద్యార్థులు బడి మనది బాధ్యత మనది ప్రైవేట్ బడులు వద్దు ప్రభుత్వ బడులు ముద్దు సర్కారు బడి పిల్లలు సత్తా కలిగిన పిడుగులు, బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి పనిలో కాదు వంటి నినాదాలు ఇస్తూ గ్రామంలో ర్యాలీ చేపట్టారు. గ్రామ కూడలి వద్ద విద్యార్థులు ఉపాధ్యాయులచే మానవహారం చేపట్టి ప్రతిజ్ఞ చేయించడం జరిగిందన్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు, వారానికి మూడు కోడిగుడ్లతో మధ్యాహ్న భోజనం, ఐఎఫ్‌పి బోర్డులతో డిజిటల్ బోధన, అనుభవం మరియు అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులు, శారీరక దృఢత్వం కోసం ఆటలు, మానసిక దృఢత్వం కోసం యోగా వంటి సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయన్నారు. ఈ సదుపాయాలను, సౌకర్యాలను గ్రామస్తులు, విద్యార్థుల తల్లి దండ్రులు ఉపయోగించుకుని విద్యార్థులను మన ఊరి ప్రభుత్వ బడిలో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అర్చన, సుధారాణి, అశోక్, వెంకన్న, లీల, విశాల, సంతోష్, అంజన్ కుమార్, రమేష్, యాదగిరి, భిక్షం, అనూష, శోభ, రజిత తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట,

## గాయపడిన గీత కార్మికుడికి పరామర్శ

చెన్నారావుపేట, జూన్ 18, ప్రభాతవార్త



మండలంలోని జల్లి గ్రామానికి చెందిన మేరుగు సంపత్ గౌడ్ అనే గీత కార్మికుడు తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ తెలంగాణా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, సంపత్ గౌడ్‌ను మంగళవారం పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ సంపత్ గౌడ్‌కు ఎక్సయిజ్ శాఖ, బీసీ, కార్పొరేషన్ నుండి ఎక్స్‌గ్రేషియా, హాస్పిటల్ ఖర్చుల కొరకు దరఖాస్తు చేయడం జరుగుతుందన్నారు. గత ఆరు నెలలుగా గాయపడిన, చనిపోయిన గీత కార్మికులకు పెండింగన ఎక్స్‌గ్రేషియా, హాస్పిటల్ ఖర్చులు చెల్లించడం లేదన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్లు గీత కార్పొరేషన్‌కు చైర్మన్‌ను నియమించాలని, కార్పొరేషన్‌కు 500కోట్లు నిధులు కేటాయించాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. సంపత్ గౌడ్‌ను పరామర్శించిన వారిలో మదూరి సోమన్న గౌడ్, జక్కుల మధు గౌడ్, మేరుగు నవీన్ గౌడ్, చలమళ్ళ సత్యం గౌడ్, మల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించాలి

దుగ్గొండి, జూన్ 18, ప్రభాతవార్త

గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరించాలని గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ రవిచంద్రారెడ్డికి మంగళవారం ర్యాలీ నిర్వహించి ధర్నా చేసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్‌టియు న్యూ(రాష్ట్ర అధ్యక్షులు) మోడెం మల్లేషం మాట్లాడుతూ గ్రామాల్లో ఆర్ఎంపి, పీఎంపీలపై అధికారుల దాడులను వెంటనే నిలిపివేయాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఆర్ఎంపిలు ఉండి సేవలందిస్తున్నారన్నారు. ఐఎంఎ, టిఎస్ఎంఎసి, ఎన్ఎంసిలపై దాడులకు నిరసనగా ప్రైవేటు ఆసుపత్రులు బంద్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి సంఘం మండల అధ్యక్షుడు పుప్పాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పాలడుగుల సాంబయ్య, కార్యదర్శి పాలడుగుల జీవన్, కోశాధికారి శ్రీధర్, సహాయ కార్యదర్శి గోపగాని కిరణ్, గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి బిక్షపతి, కమిటీ సభ్యులు రడం సుధాకర్, రమేష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఈశ్వరయ్య, రాజు, రమేష్ పాల్గొన్నారు.



## అమరవీరుల త్యాగాలను మరువలేము

దుగ్గొండి, జూన్ 18, ప్రభాతవార్త



అమరవీరుల త్యాగాలను ఎప్పుడు మరిచిపోమని ఎంసిపిఐయు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుసుంబ బాబురావు అన్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో మంగళవారం బొమ్మగాని చిన్నవీరయ్య 11వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను ఎప్పుడు మదిలో ఉంచుకుంటామన్నారు. పేద ప్రజల కోసం నిరంతం పాటుపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగెల్లి కొమురయ్య, గడ్డమీది స్వామిరావు, బొమ్మగాని చంద్రమౌళి, కేసరి మొగిళి, రాయరాకుల సాంబయ్య, పేరబోయిన ఐలోని, సుధాకర్, గీసపాక కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లి మండల వాసికి అర్ధశాస్త్ర విభాగంలో చంద్రశేఖర్‌కు డాక్టరేట్

నల్లబెల్లి, జూన్ 18, ప్రభాతవార్త



నిరుపేద కుటుంబానికి చెందిన నల్లబెల్లి మండలం శనిగరం గ్రామానికి చెందిన పబ్బు వెంకటేశ్వర్లు అర్ధశాస్త్ర విభాగంలో డాక్టరేట్ పొందాడు. కాకతీయ యూనివర్సిటీ అర్ధశాస్త్ర విభాగ పరిశోధకుడు పబ్బు చంద్రశేఖర్‌కు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్ నరసింహాచారి డాక్టరేట్‌ను ప్రకటించారు. "ఆన్ అప్రైజల్ కో-ఆపరేటివ్స్ విస్‌ఏవిస్ రూరల్ డెవలప్మెంట్ ఏ స్టడీ ఇన్ సెలెక్ట్ డిస్ట్రిక్ట్స్ ఆఫ్ తెలంగాణ" అనే సిద్ధాంత గ్రంథాన్ని అర్ధశాస్త్ర విశ్రాంత ఆచార్యులు శాతవాహన యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ఆచార్య మహమ్మద్ ఇగ్బాల్‌అలీ పర్యవేక్షణలో పూర్తి చేశారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం శనిగరం గ్రామానికి చెందిన డాక్టర్ చంద్రశేఖర్ ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అర్ధశాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. డాక్టర్ చంద్రశేఖర్‌ను పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకులు అభినందించారు. డాక్టర్ పబ్బు చంద్రశేఖర్ 2012లో ఏపీపీఎస్సీ ద్వారా జూనియర్ కళాశాల అధ్యాపకుడిగా విశాఖపట్నం జిల్లాలో ఎంపిక కాబడిన ఇటీవల కాలంలో ట్రాన్స్ఫర్లో తెలంగాణకు రావడం జరిగింది. గ్రామీణ ప్రాంతంలో బీద కుటుంబంలో పుట్టి, తన విద్యనంత ప్రభుత్వ సంస్థలోనే పూర్తి చేసి తాను ప్రభుత్వ అధ్యాపకుడిగా ఉద్యోగం పొంది ప్రభుత్వ సంస్థలలో చదువుతున్న పేద విద్యార్థులకు సేవలందించే బాగ్యం రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని, ప్రభుత్వ విద్యాసంస్థలలో చదువుతున్న పేద విద్యార్థుల అభ్యున్నతికి తాన చాయశక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

## చెన్నారావుపేటలో మోస్తారు భారీ వర్షం

చెన్నారావుపేట, జూన్ 18, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండలంలో మంగళవారం సాయంత్రం ఓ మోస్తారు భారీ వర్షం కురిసింది. సాయంత్రం పూట సుమారు గంట సేపు భారీ వర్షం కురియడంతో రైతులు ఊపిరిపీల్చుకోగా ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఇన్ని రోజుల పాటు ఎండవేడికి వడగాల్పులతో ఉక్కిరి బిక్కిరిని అయిన ప్రజానికం ఓ మోస్తారు బారీ వర్షంతో ఎంతో ఉపషమనం పొందారు. పంటల్లో విత్తనాలు వేసి వర్షాల కోసం ఎదురుచూసిన రైతులకు ఈ భారీ వర్షం ఎంతో ఊరటనిచ్చింది. ఏదేమైనా ఈ భారీ వర్షం అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పలువురు పేర్కొంటున్నారు.

## అమ్మఆదర్శ పాఠశాల పనులు వేగవంతం చేయాలి

దుగ్గొండి, జూన్ 18, ప్రభాతవార్త



అమ్మ ఆదర్శ పాఠశాల పనులు వేగవంతంగా పూర్తి చేయాలని డీఈ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో మంగళవారం పనులను పరిశీలించారు. మరుగుదొడ్లు, వాటర్‌ట్యాంక్, తరగతి పనులు పైప్‌లైన్ పనులను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు లోపించకుండా పనులు చేయాలన్నారు. త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎఇ వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలి

దుగ్గొండి, జూన్ 18, ప్రభాతవార్త



గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేవిధంగా నిరంతరం కృషిచేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్ణకంటి రామ్మూర్తి అన్నారు. మండలంలోని మందపల్లి పాఠశాలలో మంగళవారం స్ఫూర్తి మహిళా సమాఖ్య సౌజన్యంతో విద్యార్థులకు ఉచితంగా నోట్‌పుస్తకాలు, దుస్తూలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య, రవాణాసౌకర్యం, మధ్యాహ్నభోజనం, ఉపకార వేతనం, పాఠ్యపుస్తకాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మేదరి పద్మ, ఉపాధ్యాయురాలు నిర్మళ, అంగన్వాడీ టీచర్ గ్రేస్, వీవోఏ, అంబరగొండ మధురాబాయి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్కాలర్‌షిప్‌కు మాడల్ స్కూల్ విద్యార్థులు

చెన్నారావుపేట, జూన్ 18, ప్రభాతవార్త

మండలంలోని అమీనాబాద్ మాడల్ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి తెలిపారు. ఇటీవలే స్కాలర్షిప్ కోసం జరిగిన ప్రవేశ పరీక్షల్లో పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు ఎం.అఖిల, కే.శ్రీవర్షలు ఎంపికయ్యారన్నారు. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుకొని ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే వారిని ఉపాధ్యాయులు అభినందించారు.



## ప్రభుత్వ వైద్యకళాశాలలో ఒప్పంద ఉద్యోగాలు

కొత్తగూడెం కలెక్టరేట్, జూన్18 - (ప్రభాతవార్త):

ప్రభుత్వ వైద్యకళాశాలలో ఒప్పంద ఉద్యోగాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి విజేత ఓ ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెం.తెలంగాణ.గౌ.ఇన్ వెబ్సైట్లో పొందుపరిచిన దరఖాస్తును పూర్తిచేసి, ఫోటో, గెజిటెడ్ అటెస్ట్ చేసిన విద్యార్హత ధృవీకరణ పత్రాలను జతచేసి జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో ఈనెల 19నుంచి 25తేదీల్లో అందజేయాలని తెలిపారు.

## కలెక్టర్‌ను కలిసిన టీఎన్‌జీవోలు

కొత్తగూడెం కలెక్టరేట్, జూన్18 - (ప్రభాతవార్త):



జిల్లా బాధ్యతలను స్వీకరించిన నూతన కలెక్టర్ జితేశ్ వి పాటిల్‌ను తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ (టీఎన్‌జీఓ) జిల్లా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. తనను కలిసేందుకు వచ్చేవారు పూలదండలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలకు బదులుగా రాతపుస్తకాలను తీసుకువస్తే విద్యార్థులకు ఇవ్వొచ్చని కలెక్టర్ ఇటీవల సూచించిన నేపథ్యంలో సంఘ ప్రతినిధులు కలెక్టర్‌కు రాతపుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అమర్నేని రామారావు, కార్యదర్శి కె.సాయి భార్గవ్ చైతన్య, సంఘ కేంద్ర కార్యదర్శి వీరబాబు, కోశాధికారి సోమయ్య, సంయుక్త కార్యదర్శులు జి.ఉష, ఎస్.ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డి మృతికి సంతాపం

కొత్తగూడెం లీగల్, జూన్ 18 - (ప్రభాతవార్త):



జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, న్యాయమూర్తులు న్యాయవాదినిమనమల సోమిరెడ్డి మృతికి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. నిమ్మల సోమిరెడ్డి సేవలను కొనియాడారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి రామారావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు,న్యాయమూర్తులు సాయిశ్రీ, శివనాయక్, బార్ అధ్యక్షుడు



లక్కినేని సత్యనారాయణ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాధాకృష్ణమూర్తి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు వెలగల నాగిరెడ్డి, రావి విజయ్‌కుమార్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఊట్కూరు పురుషోత్తమరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ధరఖాస్తుల స్వీకరణ

కొత్తగూడెం టౌన్, జూన్ 18 - (ప్రభాతవార్త):

జిల్లా వైద్య కళాశాలలో అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికగా భర్తీ చేసే ఉద్యోగాల ధరఖాస్తులను వెబ్‌సైట్‌లో పొందుపచ్చామని, అభ్యర్థులు ఈ నెల 19వ తేదీ నుంచి ధరఖాస్తులను అందజేయాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి విజేత ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్హత పత్రాల నకలు కాపీలను గెజిటెడ్ అధికారితో అటెస్ట్ చేయించి తమ కార్యాలయంలో 19 ఉంచి 25వ తేదీ వరకు సమర్పించాలని కోరారు.

## మీడియా రంగానికే వన్నె తెచ్చిన రామోజీరావు

### - సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా

కొత్తగూడెం టౌన్, జూన్ 18 - (ప్రభాతవార్త):



మీడియా రంగానికి వన్నె తెచ్చిన రామోజీరావు పలువురికి ఆదర్శమని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. చుంచుపల్లి మండలం కమ్మవారి కల్యాణ మంటపంలో మంగళవారం ఏర్పాటు చేసిన రామోజీరావు సంస్మరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తొలుత రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ... సమాచార వ్యవస్థకు ప్రజలు దూరంగా ఉంటున్న పరిస్థితిలో ఈనాడు పత్రికను, ఆ తర్వాత ఈటీవీ ఛానళ్లను స్థాపించి మీడియా రంగంలో ప్రత్యేకతను చాటారన్నారు. రామోజీ ఫిల్మ్ సిటీ, చిట్‌ఫండ్, ఆహార ఉత్పత్తుల సంస్థలు ఏర్పాటు చేసి వ్యాపార రంగంలోకి దిగ్గజంగా నిలిచాడని అన్నారు. ఆయన స్థాపించిన మీడియా సంస్థలు, వ్యాపార సంస్థలతో లక్షలాది మంది ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. మీడియా, వ్యాపార రంగానికి ఆయన ఆదర్శమని కొనియాడారు.

## కొత్తగూడెంలో మిట్టపల్లి సింగరేణి పాట ఆడిషన్స్

కొత్తగూడెం, జూన్ 18 - (ప్రభాతవార్త):




ఈ మధ్య కాలంలో మిట్టపల్లి స్టూడియో నుంచి విడుదలైన అమ్మ పాడే జోలపాట రెండు తెలుగు రాష్ట్రాలని ఆకట్టుకొని యూ ట్యూబ్ చరిత్రలోనే అతి పెద్ద విజయాన్ని సాధించింది. ఈ పాట ప్రతీ చోట వినిపిస్తూ ఇటీవల కాలంలో అమ్మ సెంటిమెంట్‌తో ట్రెండ్ సృష్టిస్తోంది. విశేష ప్రేక్షాదరణ పొందిన ఈ భారీ ప్రాజెక్టుని అందించిన మిట్టపల్లి సురేందర్ ఇప్పుడు తాజాగా సింగరేణిపై ఒక పాటని రూపొందించారు. ఈ పాట కూడా సింగరేణి చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఒక కొత్త ఉత్సాహాన్ని తెచ్చేలా సురేందర్ ఈ పాటని రచించి సంగీతం సమకూర్చగా సింగరేణి ఏరియాకు చెందిన పారనంది ఈశ్వర ప్రసాద్ అనే ర్యాపర్ అద్భుతంగా ఆలపించారు. మిట్టపల్లి స్టూడియో నుంచి రాబోయే ఈ సింగరేణి పాటలో సింగరేణి ప్రాంత కళాకారులనే పాత చిత్రీకరణలో భాగస్వాముల్ని చేయాలనే దృఢ సంకల్పంతో ఈ నెల 21వ తేదీన ఖమ్మం, కొత్తగూడెం, మణుగూరు, పాల్వంచలోని సింగరేణి యువ నృత్య కలాకారుల ఎంపిక కోసం కొత్తగూడెంలో ఈనెల 21వ తేదీన డాన్స్ ఆడిషన్స్ నిర్వహిస్తున్నామని, ఉమ్మడి జిల్లాల యువ నృత్య కళాకారులు 18 ఏళ్ల నుంచి 25 ఏళ్లలోపు యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఈవో పుల్ల సతీష్‌కుమార్ తెలిపారు. ఈ ఆడిషన్స్‌లో పాల్గొనాలనుకునే ఔత్సాహికులు కొత్తగూడానికి చెందిన గాజుల శ్రీనివాసరావు 9110530053 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## సమ్మన్న మాదిగ జన్మదిన వేడుకలు

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేట మండలం ఎంఈఎఫ్ నాయకులు పెద్దోళ్ళ సమ్మయ్య 36వ



జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. శాలువాతో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు ఇంజ మహేష్, ఎంఆర్పిఎస్ మండల నాయకులు రామ్ గొల్ల శ్రీనివాస్, ఎంఎస్ఎఫ్ మండల నాయకులు కోయ బాలరాజ్, డప్పు చిన్న, వరిమడ్ల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్



కొత్తగూడెం లీగల్, జూన్ 18 - (ప్రభాతవార్త):

జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్‌ను నూతన కలెక్టర్ జితేష్ వి పాటిల్ మర్యాద పూర్వకంగా కలిశారు. తాను కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పుష్పగుచ్ఛాన్ని అందించారు.

## ఇండ్ల మధ్యలో టవర్ ఏర్పాటు చేయవద్దని వినతి



కొత్తగూడెం అర్బన్, జూన్ 18 - (ప్రభాతవార్త):

మున్సిపాలిటీలోని 27వ వార్డు బర్లిపిట్‌లో ఇండ్ల మధ్యలో టవర్ ఏర్పాటు చేయవద్దని స్థానికులు మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. జనావాసాల మధ్య టవర్ ఏర్పాటు చేస్తే రేడియేషన్‌తో ప్రజలకు అనారోగ్య సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉందని, వెంటనే నిలిపివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటా శివశంకర్, వెంకట్, సంకెళ్ల రాంబాబు, డిష్ సత్తి, రమేష్, భరత్‌లు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను ప్రభుత్వం అమలు చేయాలి

### - ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట ధర్నా



కొత్తగూడెం టౌన్, జూన్ 18 - (ప్రభాతవార్త):

అంగన్‌వాడీ సిబ్బందికి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం ఐసీడీఎస్ అర్బన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అధికారులకు వినతి పత్రాలు అందించారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్య, అంగన్‌వాడీ టీచర్లు అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు గోనెమణి మాట్లాడుతూ... ఐసీడీఎస్ 1975 ఏర్పడిన నాటి నుంచి గౌరవ వేతనం పేరుతో అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్నా చాలీచాలని వేతనాలతో పోష ణ భారంగా జీవిస్తున్న అంగన్‌వాడీ వర్కర్లకు కనీస వేతనం సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం టీచర్లకు రూ.26 వేలు వేతనం, వర్కర్లకు రూ.21 వేలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, కనకమ్మ, సరోజ, జానకి, అలివేలు, భాగ్య, రామలక్ష్మీ, రజిని, నాగమణిలు పాల్గొన్నారు.

## ప్రజాపాలన సేవా కేంద్రం ప్రారంభం

కల్లూరు, జూన్ 18, (ప్రభాతవార్త

కల్లూరు ఎంపిడిఓ కార్యాల యంలో ప్రజా పాలనా సేవా కేంద్రం మంగళవారం ప్రారంభమైంది. గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్, కరెంట్ పథకంలో అర్హత పొందేందుకు గతంలో దరఖాస్తులు చేయగ ఆన్‌లైన్‌లో అనుసంధానం కాకపోవడం వలన మళ్ళీ గత కొద్ది నెలల క్రితం 913 దరఖాస్తులు అందించారు. అట్టి దరఖాస్తులను పరిశీలించి, ఆన్‌లైన్‌లో అనుసంధానం చేస్తున్నట్లు ఎంపిడిఓ చంద్రశేఖర్ తెలిపారు.

# ప్రభుత్వ విప్ ఫొటోను విస్మరించిన వైనం

-ఫ్లెక్సీలో ప్రొటోకాల్ పాటించని

జిల్లా కాంగ్రెస్ మైనార్టీ నాయకులు

-హోదాకు దక్కని గౌరవం

-పార్టీలో అంతర్గతంగా

జరుగుతున్న చర్చ

మహబూబాబాద్,జూన్18,(ప్రభాతవార్త)

జిల్లా కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ప్రొటోకాల్ పాటించకుండా ఫ్లెక్సీ తయారుచేయడంతో జిల్లా పార్టీలో అంతర్గతంగా చిచ్చురాజేసుకుంది. గత రెండు రోజుల క్రితం ముస్లింల పవిత్ర పర్వదినమైన బక్రీద్ వేడుక రోజున ముస్లిం




మైనార్టీ నాయకులు ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ పేరును విస్మరించడంతో పార్టీలో అంతర్గతంగా విబేధాలు భగ్గుమన్నాయి. పార్టీలో కొంత మంది ఒంటెద్దు పోకడలతో నాయకులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని కొంతమంది కార్యకర్తలు బహటం గానే చర్చించుకుంటున్నారు. తమకు అనుకూలమైన వారి ఫొటోలను పై వరుసలో పెట్టి హోదా ఉన్న వారి ఫొటోలు మాత్రం క్రిందివరుసలో పెట్టడంతో ఇదేంటని పార్టీ నాయ కులు చర్చించు కుంటున్నారు. అదేకాకుండా కొంతమంది ముఖ్య నాయకుల ఫొటోలు కూడా పెట్టలేదని పలువురు విమర్శిస్తున్నారు. మరికొంతమందికి ఎలాంటి హోదా లేకున్నా అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో జిల్లా కాంగ్రెస్ పార్టీలో కలకలం రేపుతుంది. ఈ ప్రొటోకాల్ వివాదం ఎటు దారితీస్తుందో వేచిచూడాల్సిందే.

# మీడియా అకాడమీ చైర్మన్‌కి ఘన స్వాగతం పలికిన జర్నలిస్టులు

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త

టీయూడబ్ల్యూజె రాష్ట్ర మూడో మహాసభలు ఖమ్మంలో జరుగుతున్న సందర్భంగా మహాసభల్లో పాల్గొనేందుకు మంగళ వారం ఖమ్మం వచ్చిన ఐజేయూ జాతీయ అధ్యక్షులు మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాసరెడ్డికి ఆయనతో పాటు వచ్చిన అతిథులకు టీయూడబ్ల్యూజె జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఘన స్వాగతం పలికారు.



ఖమ్మంలోని ఉషా హరి కన్వెన్షన్ హాల్లో నేడు రేపు రెండురోజుల పాటు సంఘం రాష్ట్ర మూడో మహాసభలు జరుగనున్నాయి. శ్రీనివాసరెడ్డితో పాటుగా టీయూడబ్ల్యూజె ఐజేయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నగునూరి శేఖర్ విరహత్అలీతో పాటుగ పలువురు అతిథులకు ఘనంగా స్వాగతం పలికారు. టీయూడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు కె రాం నారాయణ నేతృత్వంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డితోపాటుగా అతిథులను ఘనంగా సత్కరించారు.

# గోదావరి వరదల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి

ముందస్తు ప్రణాళికలను

సిద్ధం చేసుకోవాలి : కలెక్టర్

జితేశ్ వి పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, జూన్18 - ప్రభాతవార్త:



గోదావరి వరదల ముప్పును సమర్ధవంతంగా ఎదుర్కోడానికి ముందస్తు ప్రణాళికతో సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో గోదావరి వరదలపై ముందస్తు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు వరదలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లతో జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలన్నారు. ఒకవేళ ఎవరైనా వరదల్లో చిక్కుకుంటే వారిని రక్షించేందుకు అగ్రికల్చర్ డ్రోన్లను వినియోగించాలన్నారు. బాధితులకు డ్రోన్లతో తాళ్లను అందించి సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రయోగాత్మక చర్యలకు సిద్ధంగా ఉండాలన్నారు. అత్యవసర సేవలకు హెలికాప్టర్ సేవలను వినియోగించుకోడానికి హెలిప్యాడ్లను ఏర్పాటు చేయాలని, రహదారులు, భవనాలశాఖ అధికారులకు సూచించారు. వరద సమాచారాన్ని చేరవేయడానికి ముంపు గ్రామాల ప్రజల ఫోన్ నంబర్లు అందుబాటులో ఉంచుకోవాలని, విద్యుత్ అంతరాయాలు లేకుండా చూడాలన్నారు. అత్యవసర సేవలకు మెబైల్ సెట్లను సిద్ధం చేసుకోవాలన్నారు. ముంపు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాల తరలింపుకు పునరావాస కేంద్రాలను ఏర్పాట్లను చేసుకోవాలన్నారు. లైఫ్ జాకెట్లు, గజ ఈతగాళ్ళు, నాటు పడవలు, బోట్లను సిద్ధంగా ఉంచుకోవాలని, రానున్న నాలుగు నెలలకు సరిపడేలా అన్ని రకాల నిత్యవసర వస్తువులను స్టాకు ఉంచాలని పౌరసరఫరాలశాఖకు సూచించారు. వరద సమయంలో గర్భిణీ స్త్రీలకు ఇబ్బంది కలుగకుండా ముందస్తుగా జాబితాను సిద్ధం చేసుకొని సమీప ఆస్పత్రుల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాస్థాయి కంట్రోలు రూంలను ఏర్పాటు చేయాలన్నారు. వరదల నిర్వహణ పనుల పర్యవేక్షణకు సెక్టోరియల్, జోనల్ అధికారులను నియమిస్తామన్నారు. గోదావరి ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే సమాచారాన్ని ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేయాలన్నారు. ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో ఇబ్బందులు తలెత్తకుండా గ్రామసభలను నిర్వహించి అవగాహనను కల్పించాలన్నారు. పునరావాస కేంద్రాల్లో వంటసామాగ్రి, సిబ్బందిని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అన్ని ప్రాథమిక సంరక్షణ కేంద్రాలలో ఈడీ క్యాలెండర్ తప్పనిసరిగా ఉండాలన్నారు. తనిఖీల సమయంలో ఈడీ క్యాలెండర్ లేకపోతే షోకాజ్ నోటీసును జారీ చేయాలని వైద్యశాఖకు సూచించారు. 108 అంబులెన్సులు అందు బాటులో ఉంచాలన్నారు. ప్రమాదాల సమయంలో చేపట్టాల్సిన ప్రాథమిక వైద్యంపై విస్తృతంగా శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. వాగులు, పొంగి పొర్లే సమయంలో ప్రజలు వాటిని దాటే ప్రయత్నాలు చేయకుండా బారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర వైద్యసేవలకు సిద్ధంగా ఉండాలని, విషపురుగులకు సంబంధించిన విరుగుడు మందులు, వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని, సింగరేణి, కేటీపీఎస్, ఐటీసీ, నవభారత్, తదితర సంస్థల రెస్క్యూ బృందాల సేవలను పొందడానికి వారి వివరాల జాబితాను అందుబాటులో ఉంచాలన్నారు. వర్షాకాలంలో పశువులకు వ్యాధులు సోకకుండా టీకాలు, తగిన చర్యలు చేపట్టాలని పశు సంవర్ధక అధికారులకు సూచించారు. విస్తా కాంప్లెక్స్, అశోక్‌నగర్‌లో నీటి నిల్వలు లేకుండా ఎత్తి పోసేందుకు మోటార్లను అందుబాటులో ఉంచాలన్నారు. పారిశుద్ధ్య చర్యలకు బ్లీచింగ్, సోడియం హైపోక్లోరైడ్ ద్రావణాన్ని స్ప్రేలను అందుబాటులో ఉంచాలన్నారు. తాగునీటి సరఫరాకు ఇబ్బంది ఉండవద్దని, నీటి వనరులు ముంపుకు లోనైతే ప్రత్యామ్నాయ చర్యలతో సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి గ్రామంలో మంచినీటి ట్యాంకులను ఈనెల 21నాటికి పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో శుభ్రపరచాలని వాటిని ఎంపీడీవోలు ధృవీకరించాలన్నారు. విధుల్లో అలసత్వం వహించినా, ప్రాణనష్టం సంభవించిన కఠిన చర్యలుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ భద్రాచలం పంకజ్ పరితోష్, అదనపు కలెక్టర్ విద్యాచందన, భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## మారుమూల ప్రాంతాలకు ఆర్టీసీ సర్వీసు అందించాలి

మహబూబాబాద్ నెహ్రుసెంటర్,జూన్18,(ప్రభాతవార్త



జిల్లా కేంద్రం నుండి మారుమూల మండలాలు, గ్రామాలకు ఆర్టీసీ బస్సు సర్వీసు అందించాలని సిపిఐ ఎం.ఎల్ మాస్‌లైన్ ప్రజాపంథ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి కోరారు. మంగళవారం స్థానిక ఆర్టీసీ డిప్యూటీ డియం శివప్రసాద్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాకేంద్రంలో ఏజెన్సీ ప్రాంతమైన సుదూర ప్రాంతమైన గంగారం మండలానికి బస్సు సర్వీసు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మండలంలోని 12గ్రామాల ప్రజలు జిల్లాకేంద్రానికి రావడానికి ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుందని దీంతో వారికి ఆర్థికభారం అవుతుందన్నారు. ప్రజల సౌకర్యార్థం జిల్లా నుండి మండలానికి రోజుకు కనీసం నాలుగు ట్రిప్పులు అయినా నడుపాలని కోరారు. లేనియెడల ఆందోళన తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పైండ్ల యాకయ్య, కందాల రంగయ్య, ఉదయ్, గౌతంవెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్స్ ప్రవేశానికి జిల్లా స్థాయి ఎంపికలు

ప్రభాతవార్త- సుబేదారి:

తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశానుసారం హైదరాబాద్ హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్లో 2024-25వ సంవత్సరానికి గాను 01-09-2015 నుండి 31-08-2016 మధ్య జన్మించిన బాలబాలికలకు నాలుగవ తరగతి యందు ప్రవేశం కోసం జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహిస్తున్నామని హనుమకొండ కొరకు జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహిస్తున్నామని హనుమకొండ జిల్లా యువజన, క్రీడా అధికారి గుగులోతు అశోక్‌కుమార్ తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన బాలబాలికలకు ఈ నెల 28, 29వ తేదిలలో జవహర్లాల్, నెహ్రూ స్టేడియం హనుమకొండ నందు ఎంపిక పోటీలు నిర్వహిస్తామన్నారు. ఎత్తు, బరువు 800 మీటర్ల పరుగు, షటిల్ రన్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, మెడిసిన్ బాల్‌పుట్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ అను మొదలగు తొమ్మిది రకముల పరీక్షలు నిర్వహించబడునని, ఇందులో అర్హత సాధించిన 20మంది బాలురు 20మంది బాలికలను రాష్ట్ర స్థాయిలో జరిగే ఎంపికలకు పంపించడం జరుగునని, జిల్లా స్థాయిలో ఎంపికైన బాలబాలికలు రాష్ట్రస్థాయిలో తేది జులై 9, 10 రోజున జరిగే ఎంపికలకు 9 జులై 2024 రోజున మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గంటల లోపు హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ నందు హాజరుకావాలని, కావున జిల్లా స్థాయి ఎంపికలకు హాజరగు బాలబాలికలు తమ వెంట జనన ధృవీకరణ పత్రము, కులధృవీకరణ పత్రం, స్టడీ ధృవీకరణ పత్రము, ప్రస్తుతము చదువుచున్న స్కూల్ నుండి 3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్, ఆధార్‌కార్డు, 5 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు (ఒరిజినల్, రెండు సెట్ల జిరాక్స్ కాపీలు) తప్పక తీసుకురాగలనరి గుగులోతు అశోక్‌కుమార్ తెలిపారు.

## ప్రభుత్వ వసతి గృహాల్లో దోమల మందు పిచికారి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వం వసతి గృహాలలో మంగళవారం దోమల పిచికారి చేయించారు. మొరంపల్లి బంజర పీహెచ్‌సీ వైద్యులు డా.లక్ష్మీసాహితి ఆధ్వర్యంలో పలు వసతి గృహాలలో విద్యార్థులకు ఎటువంటి వ్యాధులు సంభవించకుండా ముందస్తు చర్యల్లో భాగంగా దోమల మందు పిచికారి చేశారు. సబ్ యూనిట్ అధికారి జీతూ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టారు. సీహెచ్‌వో సోమ్లా, పీహెచ్ఎన్‌బీవీ రమణమూర్తి, ఆయా ప్రాంతాలలో ఏఎన్ఎంలు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# అందని ద్రాక్షలా మారుతున్న వైద్యం

**-సీపీయం రాష్ట్ర కమిటీ**

**సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



200ల పడకల ఆసుపత్రిగా భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి చెందినా కావాల్సిన వైద్యులు అందుబాటులో లేకపోవడం, వైద్య పరికరాలు అందుబాటులో లేకపోవడం, సరిపడా స్టాఫ్ లేకపోవడంతో పేదలకు వైద్యం అందని ద్రాక్షలా మారిందని సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. సీపీయం పట్టణ కమిటీ సమావేశం నాదెళ్ళ లీలావతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ వర్షాకాలం ప్రారంభమైనందున విషజ్వరాలు, అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అందు వలన ముందస్తుగా వైద్యసదుపాయాలు మెరుగుపరచాలని ఆయన అన్నారు. నాలుగు రాష్ట్రాలకు కేంద్రంగా ఉన్న భద్రాచలంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో సరిపడా వైద్యులు లేక వైద్యపరికరాలు లేక నర్సింగ్ స్టాఫ్ లేకపోవడంతో పేదలకు సక్రమంగా వైద్యం అందడం లేదని ఆయన అన్నారు. భద్రాచలం ఏరియా హాస్పిటల్ సమస్యలు పరిష్కరించడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అయినా భద్రాచలం హాస్పిటల్ అభివృద్ధిపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. భద్రాచలం పట్టణంలో పూర్తయిన డబుల్‌బెడ్‌రూం గృహాలను అర్హులైన పేదలకు పంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు పీ.సంతోష్‌కుమార్, పట్టణ కమిటీ సభ్యులు డీ.సీతాలక్ష్మి, ఎన్.నాగరాజు, జీవన జ్యోతి, జీ.లక్ష్మీకాంత్, ఎస్.భూపేంద్ర పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## పాఠశాలల్లో విద్యావాలీంటర్లను నియమించాలి

*దంతాలపల్లి,జూన్ 17,ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావాలీంటర్లను నియమించాలని విద్యా వాలంటీర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి పంతం విజయేందర్ డిమాండ్ చేశారు.మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు విద్యను నష్టపోతున్నారన్నారు.గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయులు లేని చోట విద్యావాలంటీర్లను రాష్ట్ర వ్యాప్తంగా 8వేలు,మహబాద్ జిల్లాలో 2వందల మందిని ప్రభుత్వం పాఠశాలల్లో నియమించిందన్నారు.తెలంగాణ ప్రభుత్వ హాయాంలో విద్యావాలీంటర్లను తొలగించి విద్యార్థులను నష్టపర్చిందన్నారు.కాంగ్రేస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను బలోపేతం చేసెందుకుగాను విద్యా వాలంటీర్ల వ్యవస్థను పటిష్టం చేస్తామన్నారని,అదే మాట ప్రకారం జూన్ 12నుండి విద్యావాలీంటర్ల నియామకం చేపట్టి నిరుద్యోగులైన బిఈడి,డిఈడి అభ్యర్థులకు జీవనోపాధి కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏనుగంటి వెంకన్న,బి వెంకన్న,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బలరాంనాయక్‌ను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు బలరాంనాయక్ బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ నాయకులు, ప్రముఖ న్యాయవాది భజన సతీష్‌కుమార్ ఇంటికి మంగళవారం విచ్చేశారు. అల్పాహారం నిమిత్తం విచ్చేసిన సందర్భంగా ఆయనను కాంగ్రెస్ శ్రేణులు కలిసి శ్రీసీతారాముల వారి జ్ఞాపికను అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అంతకు ముందు కార్యక్రమం నిమిత్తం మండల కేంద్రంలోనికి విచ్చేసిన సందర్భంగా మండల కాంగ్రెస్ శ్రేణులు బైక్ ర్యాలతో ఘనంగా స్వాగతంపలికారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీ.బ్లాక్ అధ్యక్షురాలు బర్ల నాగమణి, యువజన నాయకులు భజన ప్రసాద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మందా నాగరాజు, గుండె వెంకన్న, మహిళా నాయకులు సుగుణ, ప్రతాప్, సారధి, హరీష్, సంతోష్, నరేంద్ర, బాలకృష్ణ, దేగల భద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఏ పీవోను రెండు సంవత్సరాలైన బదిలీ చేయకుండా ఉంచాలి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని సుమారు రెండు సంవత్సరాలైనా బదిలీ చేయకుండా ఉంచాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఐటిడిఏ ఆవరణంలో అఖిల భారత మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్తవరపు జానకిరామ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. గత పీవో బాధ్యతలు తీసుకున్న దగ్గర నుంచి ఐటిడిలో ఉన్న అన్ని యూనిట్ అధికారులను సమన్వయం చేసుకుంటూ ముఖ్యంగా ఏజెన్సీలో విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి ముందుకు సాగారని, భద్రాచలం ఐటిడిఏ పరిధిలో 23 ఏజెన్సీ మండలాలు ఉన్నాయని, ఐటిడిఏ పీవోగా వచ్చే అధికారి కనీసం రెండు సంవత్సరాలు పనిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐటిడిఏ అంటేనే ఆదివాసీలకు మినీ కలెక్టర్‌గా భావించి సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశతో నిత్యం ఐటిడిఏకు ప్రజలు వస్తుంటారని, ప్రభుత్వం తక్షణమే ఐఏఎస్ ఆఫీసర్‌ను ఐటిడిఏ పీవోగా నియమించి ఆదివాసీల సమస్యలు పరిష్కారం మార్గంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. వజ్జ్ వాసు, చాపల నాగేంద్రబాబు, మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్ట శ్రీనివాసరావు, వాల్మీకి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యను వ్యాపారంగా మారుస్తున్న ప్రైవేటు సంస్థలపై చర్యలు తీసుకోవాలి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యను వ్యాపారంగా మారుస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఐద్వా పట్టణ కార్యదర్శులు భూపేందర్, సతీష్‌బాబు, డీ.సీతాలక్ష్మిలు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని శ్రీచైతన్య, త్రివేణి శ్రీ విద్య సంస్థలలో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తూ కార్పొరేట్ స్థాఇ ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి పాఠశాలలో 25 శాతం మంది విద్యార్థులకు ఉచిత విద్య అందిచాల్సి ఉండగా అవేమీ ఇక్కడ అమలు జరగడం లేదని, వేలల్లో ఫీజులు వస్తువులు చేస్తూ పుస్తకాల పేరుతో మరి ఇంతగా దోపిడి చేసుకుంటున్నారని ఆరోపించారు. స్కూల్ నిర్వహించే బస్సులు సైతం ఫిట్‌నెస్ లేకుండా కనీస భద్రత కూడా లేకుండా వస్తున్నారని, ఆర్టీఏ అధికారులు విద్యాసంస్థల నిర్వహించే బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని కోరారు. విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి త్రపి విద్యాసంస్థ ముందు ఫీజుల పట్టికను ఉంచాలని, అదేవిధంగా పేరెంట్స్ కమిటీలను ఏర్పాటు చేసి ఫీజులు నియంత్రణ చేపట్టాలని కనీస చట్టాలను కూడా విద్యాసంస్థలపై కఠినంగా వ్యవహరించకపోతే ఎస్ఎఫ్ఐ ఐద్వా ఆధ్వర్యంలో పోరాటాలు ప్రారంభిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి, రాధా, కనకశ్రీ, సీఐటీయూ నాయకులు సంతోష్‌కుమార్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో నాణ్యమైన విత్తనాలపై అవగాహన

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో రైతు వేదిక నందు రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాలపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలచే రైతు నేస్తం పేరుతో అవగాహణ కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా బూర్గంపహాడ్ రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు సలహాలు, సూచనలు దృశ్యమాధ్యమం ద్వారా అవగాహన కార్యక్రమం చేపట్టారు. వానాకాలంలో నాణ్యమైన విత్తనాలపై అవగాహన, పత్తి సాగు, సేంద్రియ పద్దతిలో వరి, వ్యవసాయ సేంద్రియ వ్యవసాయంపై ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధకులచే రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏటిఏ తాతారావు ,మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్.శంకర్, ఏఈవోలు జేడివి ప్రసాద్, రవితేజరెడ్డి, నాగవైష్ణవి, ఏడు మండలాల వ్యవసాయశాఖాధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు దుమ్ముగూడెం మండలంలో పర్యటించనున్న జిల్లా కలెక్టర్

**-తహసిల్దార్ చంద్రశేఖర్**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

నేడు దుమ్ముగూడెం మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలను నూతన జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ పర్యటించనున్నట్లు దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన పరిస్థితులను సమీక్షించనున్నట్లు తెలిపారు. కావున మండల స్థాయిఅధికారులైన ఎంపీడీవో, ఎంపీవో, ఎంఏవో, ఎంఈవో, సీఐ ఆఫ్ పోలీసు, ఏఈ ట్రాన్స్‌కో, ఏఈ పీఆర్, ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్, ఎంహెచ్‌వో దుమ్ముగూడెం, పర్ణశాల, సీడీపీవో, ఇరిగేషన్ ఆఫీషీయల్స్, టూరిజం ఏఈ, ఈవో పర్ణశాలలో హాజరు కావాలని తెలిపారు.

## తులసమ్మ చెరువును మరమ్మత్తులు చేసి ఆదుకోవాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలోని నారాయణరావుపేట గ్రామపంచాయతీ పరిధిలో గల పాలూరుపేట గంగారం ప్రాంతంలో ఉన్న తులసమ్మ చెరువు 2013 సంవత్సరానికి నిర్మించారు. ఈ చెరువు కింద 300 ఎకరాలకు పైగా వరి పంట సాగు అవుతుందని, చెరువు కట్ట మెయిన్ గేటు దొంగలు ఎత్తుకెళ్లడంతో పొలానికి నీళ్లు బారే కాలువను పూడిక తీయడం వలన 10 సంవత్సరాలుగా మొత్తుకుంటున్నారని రైతులు వాపోయారు. ఈ సందర్భంగా చెరువును సందర్శించిన సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ దుమ్ముగూడెం మండల కార్యదర్శి సాయన్న మాట్లాడుతూ .. రైతుల పంట పొలాలకు ఆధారంగా ఉన్న తులసమ్మ చెరువును మరమ్మత్తులు చేసి నూతన ప్రభుత్వం ఆదుకోవాలని, కాలువ పూడిక తీయాలని, పొలాల్లోకి నీళ్ళు వదిలి కాలువ గేటు వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు ముత్తయ్య, ఈశ్వర్, సాగర్, ప్రసాద్ పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

**బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**

**ఉదయాన్నే శానిటేషన్ సిబ్బంది హాజరు పరిశీలన**

*పోచమ్మ మైదాన్, జూన్ 18, ప్రభాతవార్త*






బల్దియా పరిధిలోని శానిటేషన్ సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే హెచ్చరించారు మంగళవారం హన్మకొండశానిటేషన్ సర్కిల్ నెంబరన 9 పరిధి అశోక్ థియెటర్ సమీపంలో గల శానిటరీ ఇన్స్పెక్టర్ కార్యాలయం, అమృత థియెటర్ పాయింట్ వద్ద తెల్లవారు జామున 5 గంటలకే పారిశుధ్య సిబ్బంది అటెండెన్స్‌ను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సిబ్బంది గైర్హాజరుకు గల కారణాలను అధికారులను, రెండు రోజులుగా ఎక్కడ పని చేశారు. ఏఏ పనులు చేశారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ముందస్తు సమాచారం ఇవ్వకుండా విధులకు గైర్హాజరైతే జీతంలో కోత విధించాలని, ఔట్ సోర్సింగ్ శానిటేషన్ సిబ్బంది సుదీర్ఘకాలం విధులకు రాకుంటే తొలగించాలని, పిన్ పాయింట్ ప్రోగ్రాంలో భాగంగా శానిటరీ ఇన్స్పెక్టర్లకు చెత్త తొలగింపు, డ్రైన్లలో పూడిక తొలగింపు, రోడ్లను శుభ్రంగా ఉంచడం, సంబంధిత అంశాలపై సమగ్ర అవగాహన కల్పించాలన్నారు. హన్మకొండలోని కుమార్‌పల్లి ప్రాంతంలో పర్యటించిన కమిషనర్ రెండువైపులా డ్రైన్ ఉండగా ఒకవైపు చెత్త తొలగించపోవడం పట్ల జవాన్‌పై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే ప్రాంతంలో చెత్త రోడ్డుపై ఉండడాన్ని గమనించిన కమిషనర్ చెత్త రోడ్డుపై వేసే వారిపై లిట్టర్ పెనాల్టీలు విధించాలని సిఎంహెచ్‌ఓను ఆదేశించారు. అమృత థియెటర్ సమీపంలో అటెండెన్స్ పాయింట్ వద్ద సిబ్బంది అటెండెన్స్ పరిశీలించారు. అనంతరం మచిలీ బజార్ ప్రాంతంలో శానిటేషన్ తీరును పరిశీలించి నిర్వహణ తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. పనితీరు మెరుగు పడాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శానిటేషన్ నిర్వహణ తీరుపై స్థానికంగా నివాసం ఉంటున్న వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్‌ఓ డా.రాజేష్, శానిటరీ సూపర్‌వైజర్ పసునూరి భాస్కర్, శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం స్ట్రాంగ్ రూములను పరిశీలించిన వరంగల్ జిల్లా కలెక్టర్

*వరంగల్ ప్రభాతవార్త:*



ఏనుమాముల మార్కెట్ యార్డులో వరంగల్ పార్లమెంట్ పరిధిలోని జిల్లాకు సంబంధించిన వర్ధన్నపేట, వరంగల్ తూర్పు నర్సంపేట అసెంబ్లీ సెగ్మెంట్ల ఈవీఎం స్ట్రాంగ్ రూములను, డిస్టిక్ వేర్ హౌజ్‌ను, గోదాం నెంబర్ 11లోని రిపేర్లు అండ్ ట్రైనింగ్ ఈవీఎంల స్ట్రాంగ్ రూములను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద లాగ్ బుక్, సిసి కెమెరా పర్యవేక్షణ, వాచ్ రూమ్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎలక్షన్ పిటిషన్ పీరియడ్ పూర్తయ్యే వరకు భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, కాల వ్యవధి 45 రోజులు పూర్తయిన తదుపరి జిల్లాలోని వర్ధన్నపేట వరంగల్, తూర్పు, నర్సంపేట నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలను వేర్ హౌజ్‌కు తరలించి భద్రతతో ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రసాద్ రావు, తహసిల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

*మోతె,18జూన్,ప్రభాతవార్త :*

మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన మండల భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కా మాదంలో మరణించారు.మంగళవారం అంత్యక్రియలు ని ర్వ హి ంచగా,కూతురు తలకొరివి పెట్టింది.కూతురు తలకొరివి పెడు తుండగా, ఆ చిన్నారిని చూసి బంధువులు,కుటుంబ సభ్యు లు,గ్ర ామస్తులు కన్నీరు మున్నీరుగా విలపించారు.దీంతో గ్రామంలో విషాదం నెలకొంది.సంతాపం తెలిపినవారిలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శీలం సైదులుయాదవ్,ఒగ్గు సైదులు,గట్టు భరత్,తదితరులు ఉన్నారు.

# ఏనుమాముల మార్కెట్ యార్డ్‌ను పరిశీలించిన వరంగల్ కలెక్టర్

*వరంగల్ ప్రభాతవార్త:*



వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో పత్తి క్రయ విక్రయాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యా శారదా దేవి మంగళవారం పరిశీలించారు. మార్కెట్ యార్డులో జరుగుతున్న పత్తి లావాదేవీలను, క్రయవిక్రయాలను ప్రత్యేకంగా చూసిన అనంతరం మార్కెట్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో నేరుగా పత్తి ధర, మార్కెట్‌లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రసాద రావు, మార్కెట్ సెక్రెటరీ జి.రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బొందుగులలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం బొందుగుల ఉన్నత పాఠశాలలో 2009-2010 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు సోమవారం ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. గురువులతో కలిసి పాఠశాల ఆవరణలో ప్రత్యేక సమావేశం నిర్వహించి గురువులను సన్మానించుకున్నారు. కలిసి భోజనం చేశారు.



## నేరాలు-దారుణాలు

# విద్యా హక్కు చట్టం అమలుకై వంగపల్లి అలుపెరగని పోరాటం

**-టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇల్లందుల రాజేష్ ఖన్నా**

*హనుమకొండ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:*



విద్యా హక్కు చట్టం అమలు కోసం టీఎస్ ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ అలుపెరుగని పోరాటం చేశాడని టీఎస్ ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు ఇల్లందుల రాజేష్ ఖన్నా అన్నారు. మంగళవారం టీఎస్ ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ జన్మదిన వేడుకలను టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ ఈదునూరి యాకయ్య, వరంగల్ జిల్లా అధ్యక్షులు మైస శోభన్, జిల్లా ఉపాధ్యక్షులు జన్ను సంజీవ్, అనిల్ కుమార్, ప్రభాకర్, తిరుపతి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ విత్తనాలమ్మితే కఠిన చర్యలు

**-వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యా శారదా దేవి**

*వరంగల్, ప్రభాతవార్త:*



వరంగల్ నగరంలోని విత్తన దుకాణాల్లో కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి హెచ్చరించారు. మంగళవారం వరంగల్‌లోని విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు జరిపిన నూతన్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ఆయా దుకాణంలో విత్తన నిలువలు, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎంతో కష్టపడి వ్యవసాయం చేస్తున్న రైతులను విత్తన దుకాణాలు మోసం చేయకూడదని, నకిలీ విత్తనాలు, రసాయన మందులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట డిఏఓ ఉషా దయాల్, తహసిల్దార్ ఇక్బాల్, ఇతర వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన

*ప్రభాతవార్త, సూర్యాపేట:*

మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం వారు స్థానిక సూర్యాపేట పట్టణంలో గల మాంగళ్య షాపింగ్ మాల్ నందు పని ప్రదేశంలో లైంగిక వేధింపులు నిరోధ చట్టంపై అవగాహన కల్పించడం జరిగింది.కార్యక్రమంలో మాంగళ్య షాపింగ్ మాల్ మేనేజర్ రవి, మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ రేవతి వినోద్, ఫైనాన్సియల్ లిటరసి షాపింగ్ మాల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణలో విద్యారంగాన్ని బలోపేతం చేస్తాం

మొదటి పేజి తరువాయి :

తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు కృషిచేస్తామని రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమశాఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌లతో కలసి విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఆంగ్లమాధ్యమంలో విద్యాబోధన, సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పాలనలో సబ్బండ వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని కొత్తపాత అనే తారతమ్యాలు లేకుండా అందరిని



సమదృష్టితో చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు తాజుద్దిన్, ఎం.డి అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# లింగనిర్ధారణ చేపడితే కఠిన చర్యలు తప్పవు

### -హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

లింగనిర్ధారణ చేయడం చట్టరిత్య వ్యతిరేకమని స్కానింగ్ సెంటర్లు ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన పిసిఅండ్‌పిఎన్‌డిటి చట్టం (లింగనిర్ధారణ నిరోదక చట్టం) జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని అలాగే పోలీసులు, స్వచ్ఛ ంద సంస్థల సహకారంతో డేకాయ్ ఆపరేషన్స్ నిర్వహించాలని అన్నారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠినంగా శిక్షించబడుతారని అన్నారు. గ్రామ స్థాయిలో ఆశాలు, ఏఎన్‌ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీ స్త్రీలకు లింగ వివక్షతపై అవగాహనతో పాటు వారిపై నిఘా ఉంచాలని చెప్పారు. లింగ నిష్పత్తి తక్కువగా ఉన్నటువంటి ప్రాంతాల్లో స్వచ్ఛంద సంస్థల సహకారంతో లింగ నిష్పత్తిని పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ



వహించాలలన్నారు. ఈ నెల 20న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.సాంబశివరావు, ఏసిపి దేవేందర్‌రెడ్డి, డిడబ్ల్యూవో మధురిమ, జిల్లా కోర్టు, ముఖ్యపాలనాధికారి, శోభారాణి, మారి స్వచ్ఛంద సంస్థ సభ్యులు, ఆర్ కృష్ణమూర్తి, జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి యాకుబ్, పాషా, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*జనగామ టౌన్, జూన్ 18 ప్రభాతవార్త :*

జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. మంగళవారం నాడు జిల్లాలోని జడ్పీ కార్యాలయంలో జడ్పీచైర్‌పర్సన్ భాగ్యలక్ష్మీ అధ్యక్షతన జిల్లా పురోగతిపై ఏర్పాటు చేసిన సర్వసభ్యసమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా ప్రగతిపట్ల తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. పరిపాలన వ్యవస్థను మార్గదర్శకంగా ముందుకు నడపడమే ఈ సమావేశ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. గ్రామాల్లో మండలాల్లో ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే తమ దృష్టికి తీసుక రావాలని కోరారు. వాటిని పరిష్కరించేందుకు కృషిచేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు పనులను పునః ప్రారంభిస్తామని తెలిపారు. యాక్షన్‌ప్లాన్‌ను రూపొందించుకొని సంబంధించిన శాఖల పనులను ప్రతీరోజు పర్యవేక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వివరించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించి చేపట్టిన



మౌళిక వసతుల పనులు జిల్లాలో 82శాతం పాఠశాలల్లో పూర్తయ్యిందని తెలిపారు. పదిలక్షల మంది ఉపాధిహామీ పథకం కింద లబ్ధిపొందుతున్నారని, ఈ మేరకు జిల్లా ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. అలాగే ప్రాథ మిక ఆరోగ్యకేంద్రాలు, సీహెచ్‌సీలను ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగు తుందని తెలిపారు. విధులకు హాజరుకాని వైద్యులపై తగినచర్యలు తీసు కోవడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు జిల్లా పురోగతిపై అన్ని శాఖల అధికారులతో సమీక్షించారు. ఈసమావేశంలో జడ్పీ సీఈవో అనిల్ కుమార్, జిల్లా అధికారులు, అన్ని మండలాల జడ్పీటీసీలు, ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు

### -ఆర్టీసీ అధికారులకు మంత్రి పొన్నంకు ప్రత్యేక ధన్యవాదాలు

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*

ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థుల కోసం మంత్రి పొన్నం చొరవతో ప్రత్యేక బస్సులు మంజూరు చేయడం జరిగిందని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు తెలిపారు. మంగళవారం మంత్రి పొన్నం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. భీమదేవరపల్లి మండల పరిధిలోని గ్రామాల నుండి మోడల్ స్కూల్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా బస్సులు వేయడం హర్షం వ్యక్తం చేశారు. భీమదేవరపల్లి



మండల పూర్వ గ్రామాలకు జిల్లా కేంద్రం నుండి రాత్రి వేళలో ప్రయాణికుల సౌకర్యార్థం మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ నుండి రాష్ట్ర రాజధానికి ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను మంజూరు చేయడంతో ఆర్టీసీ అధికారి శ్రీలత, మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు ప్రజల, ప్రయాణికుల తరపున, మండల కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, వైస్ ఎంపీపీ ఏఇ్రా, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఊస కోయిల ప్రకాష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆదరి రవి, మీసం మహేష్, నేతల మోహన్, మడిపల్లి సదానందం తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ నిబంధనలను విత్తనషాపు దారులు పాటించాలి

### -వరంగల్ కలెక్టర్ డా.సత్యశారదాదేవి

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*



విత్తన విక్రయ షాపు బాధ్యులు ప్రభుత్వ నియమనిబంధనల మేరకు విత్తనాలను రైతులకు విక్రయించాలని వరంగల్ కలెక్టర్ డా.సత్యశారదాదేవి అన్నారు. మంగళవారం వరంగల్‌లోని విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు జరిపిన నూతన కలెక్టర్ డా.సత్యశారదాదేవి ఆయా దుకాణంలో విత్తన నిలువలు, రికార్డుల పరిశీలన, ఆమె వెంట ఉన్న డీఏవో ఉషాదయాల్, తహసీల్దార్ ఇక్బాల్, ఇతర వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ టిఎస్. దివాకర

*ములుగు, జూన్ 18, ప్రభాతవార్త :*



జిల్లా స్థాయి అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్. దివాకర అన్నారు. కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్ జీ లతో జిల్లా అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించాలని, ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు అందరూ తప్పక హాజరు కావాలని ఆయన సూచించారు. ప్రభుత్వ ఉద్యోగుల పై ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకుంటారని ఆ నమ్మకాన్ని కోల్పోకుండా విధులు నిర్వర్తించాలని విధి నిర్వహణలో సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు ప్రజలకు 24/7 అందుబాటులో ఉంటానని తెలిపారు. అధికారులు ఈ ఆఫీస్ ఉపయోగించాలని, ఈ ఆఫీస్ నిర్వాహణపై అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తే ఉద్యోగుల పేరు చరిత్రలో నిలిచిపోతుందని అదే స్ఫూర్తితో బాధ్యతా యుతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజల మన్నన పొందాలని సూచించారు. అధికారులు గ్రామాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, డిఆర్‌డిఓ శ్రీనివాస్ కుమార్, డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అల్లెం అప్పయ్య, ఎస్సీ ఈడి తుల రవి, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, విద్యాశాఖ అధికారి జి. ఫాణిని, డిడబ్ల్యుఓ స్వర్ణలత లెనిన మైనార్టీ అధికారి ప్రేమలత, జిల్లా వ్యవసాయాధికారి విజయ్ చంద్ర, సివిల్ సప్లై మేనేజర్ బి. రాంపతి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సమన్వయంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తాం

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదాదేవి

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*



అన్నిశాఖల జిల్లా అధి కారులు సమన్వయంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడి పించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి పేర్కొ న్నారు. నూతన జిల్లా కలెక్టర్‌గా ఆదివారం బాధ్య తలు స్వీకరించిన డా.శారదా దేవి మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో పరిచయ కార్యక్రమం, శాఖల వారిగా సంక్షిప్త సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికా రులందరు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి మానవతా దృక్పథంతో సేవలు అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, అట్టడుగు వర్గాలకు, అర్హులకు అందేలా కృషి చేస్తామ న్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అందరు అధికారులు సమిష్టిగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం జిల్లాలోని అన్ని శాఖల అధి కారులు నూతన జిల్లా కలెక్టర్ డా.సత్య శారదాకు పుష్పగుచ్ఛం, మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి, డిఆర్‌డివో కౌసల్యదేవి, ఆర్డీవోలు, సీదమ్, దత్తు, కృష్ణవేణి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.